విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

శనివారం 19 అక్టోబర్ 2024 8 పేజీలు

మా దగ్గర వద్దు..

- నివాసాల మధ్యలో మద్యం షాపులు
- గుడులు, బడులు తేడా లేదు..
- గగ్గోలు పెడుతున్న జనాలు

విశాలాంధ్ర - చీరాల : నివాసాలకు మధ్యలోనే కాదు.. గుడులు, బడులకు కూడా దగ్గరలో మద్యం షాపులు వెలుస్తుండంటంతో ఆ పరిసరాల్లో నివాసం ఉండే ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. ఇటీవల ప్రభుత్వం కేటాయించిన మద్యం షాపులు వివాదాలకు కేంద్రంగా మారుతున్నాయి. జనవాసాలలో ప్రధాన రహదారిలో గుడికి బడికి దగ్గరగా మద్యం దుకాణాలు ఏర్పాటు చేస్తున్నారు. నోరు ఉండి ఐకమత్యంగా ఉండే కొన్ని ప్రాంతాల ప్రజలు నిరసన ప్రదర్శనలు నిర్వహించి మద్యం దుకాణాలు వద్దంటుంటే నోరు లేని ప్రజలు మౌనంగా ఉంటున్నారు. నిబంధనలు పాటించాల్సిన అధికారులు మాకెందుకులే అనే ధోరణిలో ఉన్నారు.

ప్రజలకు ఇబ్బందులు కలిగించొద్దు

సీపీఐ చీరాల నియోజక వర్గ కార్యదర్శి చిరుమల ప్రకాష్

చీరాల నియోజక వర్గంలో వివాదాస్పదమైన ప్రదేశాల్లో పెట్టిన మద్యం దుకాణాలు తొలగించాలని చిరుమల ప్రకాష్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఊరికి దూరంగా ఏర్పాటు చేయాలన్నారు. మహిళల మనోభావాలు దెబ్బతినేలా ఇష్టానుసారంగా దుకాణాలు ఏర్పాటు సమంజసం కాదని, ప్రభుత్వమే షాపులను ఊరి చివరకు తరలించాలన్నారు.

- ప్రభుత్వ నిబంధనలు ఇవీ

మద్యం దుకాణాలు ఏర్పాటు చేయాలంటే కనీసం బడికి గుడికి వందమీటర్లు దూరం వుండాలి కానీ చీరాల నియోజకవర్గంలో బడికి ఆనుకొని, గుడికి అనుకొని మద్యం దుకాణాలు ఏర్పాటు చేస్తున్నారు. వీటిని నిలువరించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు చోద్యం చూస్తున్నారు. మినహాయించి నిబంధనలు పాటించమని మద్యం షాపు యజమానులకు ఎటువంటి ఆదేశాలు జారీ చేయట్లేదు.

- వివాదాలకు కేంద్రంగా మద్యం దుకాణాల ఏర్పాటు

గత ప్రభుత్వంలో చీరాల మాజీ శాసన సభ్యులు కరణం బలరామ కృష్ణ మూర్తి ఊరికి దూరంగా మద్యం దుకాణాలు ఏర్పాటు చేసి నియోజకవర్గ ప్రజలకు ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా ఉంచారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నూతన మద్యం

మిగతా 2 లో ...

నీటి సంఘాల ఎన్నికలు

సమర్ధవంతంగా నిర్వహించాలి

జాయింట్ కలెక్టర్ ప్రఖర్‌జైన్

విశాలాంధ్ర - బాపట్ల : నీటి సంఘాల ఎన్నికలు షెడ్యూల్ ప్రకారం సమర్థంగా నిర్వహించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ఇందుకోసం ముందస్తుగానే ఓటర్ల జాబితా రూపొందించాలన్నారు. నీటి తీరువా చెల్లింపులు, పంట కాల్వలపై ఆధారపడి సాగు చేస్తున్న రైతులను ఓటరు జాబితాలో ఉండాలన్నారు. నేటి సంఘాల ఎన్నికలలో లా అండ్ ఆర్డర్ సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితా తయారీలో నిర్లిప్తత ఉండరాదన్నారు. గుంటూరు పరిధిలోని శాసనమండలి గ్రాడ్యుయేట్ ఎన్నికల నోటిఫికేషన్ ఉన్నందున ఓటర్ల జాబితా సిద్ధం చేయాలన్నారు. నవంబర్ ఆరో తేదీలోగా వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి పరిష్కరించాలన్నారు. పాత గుంటూరు జిల్లా పరిధిలోని మండలాలకు ఈ నోటిఫికేషన్ వర్తించనుందన్నారు. జాతీయ రహదారుల భూసేకరణలో బాధితులకు తక్షణమే పరిహారం అందించాలన్నారు. నష్టపోయిన రైతులకు మానవతా దృక్పథంతో పరిహారం అందేలా చూడాలన్నారు. జిల్లాలో పరిశ్రమల స్థాపనకు భూసేకరణ చేయాలని, జిల్లా కేంద్రంలో స్టేడియం నిర్మాణానికి అవసరమైన భూమి సర్వే చేసి నివేదిక ఇవ్వాలన్నారు. భూములు అధిక స్థాయిలో ఆక్రమణలకు గురయ్యాయన్నారు. తక్షణమే ఆక్రమణల తొలగింపునకు చర్యలు తీసుకోవాలన్నారు. పి ఓ టి చట్టం ఉల్లంఘన కింద 613.07 ఎకరాల భూములు ఇతరుల చేతుల్లోకి వెళ్లాయని, పరిశీలించి చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్టీలలో 50 సంవత్సరాలు దాటిన వారికి పింఛన్ పొందే అవకాశం ప్రభుత్వం కల్పించినందున ఆధార్ కార్డులు, జనన ధ్రువీకరణ పత్రాలు తక్షణమే జారీ చేయాలని రెవెన్యూ అధికారులను ఆయన ఆదేశించారు. భూముల సర్వే, తదితర అంశాలపై జిల్లా సంయుక్త కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

పారిశుద్ధ్య పట్టణంగా రేపల్లె

5లో

సైలెన్సర్ల శబ్ధం వస్తే చర్యలు

- మాడిఫైడ్ సైలెన్సర్లను రోడ్ రోలర్‌తో ధ్వంసం
- ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి
- జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్

8లో

వసతి గృహాల్లో మౌలిక వసతులు కల్పించాలి

- చేపట్టిన పనులను త్వరత గతిన పూర్తి చేయాలి
- కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : స్వీకారం కార్యక్రమం కింద సంక్షేమ వసతి గృహాల్లో కనీస మౌలిక వసతులు కల్పించేందుకు చేపట్టిన పనులను త్వరగా పూర్తి చేయడంతో పాటు చేపట్టవలసిన పనులను త్వరగా మొదలుపెట్టేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, అధికారులతో సమావేశమై స్వీకారం కార్యక్రమం కింద సంక్షేమ వసతి గృహాల్లో కనీస మౌలిక వసతులు కల్పించేందుకు చేపట్టిన పనుల పురోగతిపై సమీక్షించారు. పలు సూచనలు, ఆదేశాలు ఇవ్వడం జరిగింది. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వీకారం కార్యక్రమంలో భాగంగా సామాజిక భాద్యతతో ముందుకు వచ్చి సంక్షేమ వసతి గృహాల్లో కనీస మౌలిక వసతులు కల్పించేందుకు సాంఘీక సంక్షేమ హాస్టళ్లను దత్తత తీసుకున్న సంబంధిత కార్పొరేట్ సంస్థల ప్రతినిధులను సమన్వయం చేసుకొని త్వరగా పనులు మొదలు పెట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఏ సంక్షేమ వసతి గృహాన్ని ఏ కార్పోరేట్ సంస్థ దత్తతు తీసుకున్నది, సంబంధిత వసతి గృహంలో ఏఏ పనులు చేపట్టాలి, వాటికి సంబంధించిన ప్రతిపాదనలు తయారు చేయడం తదితర విషయాలను రోజువారీగా మానిటరింగ్ చేయుటకు నోడల్ అధికారిని నియమించాలని సోషల్ వెల్ఫేర్ డిడి ను ఆదేశించారు. ఈ సమావేశంలో సోషల్ వెల్ఫేర్ డిడి లక్ష్మా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం విక్రయాలను అడ్డుకున్న మహిళలు

విశాలాంధ్ర-కనిగిరి : మద్యం షాపు ఏర్పాటు చేయటంపై శుక్రవారం ఆర్టీసీ డిపో డౌన్ లో కేశిరెడ్డి కాలనీకి చెందిన మహిళలు మద్యం షాపు వద్ద అమ్మకాలను అడ్డుకున్నారు. ఇళ్ల నివాసాల మధ్య మద్యం షాపు వద్దని, మద్యం షాపును మార్చాలని నినాదాలు చేశారు. మద్యం షాపు ఏర్పాటు చేసి మద్యం విక్రయాలు జరుగుతుండటంతో మందు తాగిన ఆకతాయిలు అటుగా వెళ్లే మహిళలను ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు బాలికలు రాకపోకలకు ఇబ్బందిగా ఉంటుందని మద్యం షాపును మార్చాలని మహిళలు నినాదాలు చేశారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ శ్రీరామ్ పోలీస్ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని మహిళలతో మాట్లాడారు. మద్యం షాపు వల్ల స్థానికులు ఇబ్బంది పడితే ఎక్సైజ్ ఉన్నత అధికారులకు రాతపూర్వకంగా వినతిపత్రం ఇవ్వాలని కోరారు. మహిళలు మద్యం షాపు వద్ద ఆందోళన విరమించి సంబంధిత అధికారులకు తెలియజేస్తే సమస్య పరిష్కారం అవుతుందని తెలిపారు.

ఉపాధి హామీ సిబ్బంది లక్ష్యాలను సాధించాలి

– ఏపిడి రాజారావు

విశాలాంధ్ర-కనిగిరి : ఉపాధి హామీ సిబ్బంది తమకు ఇచ్చిన లక్ష్యాలను వంద శాతం చేరుకోవాలని ఉపాధి హామీ ఏపీడీ సి. రాజారావు అన్నారు. శుక్రవారం ఉపాధి హామీ కార్యాలయంలో క్లస్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీలో ఫారం పాండ్స్, ఉద్యాన పంటల కుంటలు, పల్లె పండుగ సంబంధించిన పనులు, ఇంకుడు గుంతలు ఇతర ఉపాధి హామీ పనులు చేయాలని సూచించారు. ఉపాధి కూలీలు వలసలు పోకుండా 100శాతం పనులు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీవోలు, టెక్నికల్ అసిస్టెంట్, ఈసీలు బీఎఫ్టీలు, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తికి గాయాలు

విశాలాంధ్ర-టంగుటూరు: రోడ్డుపై నడుచుకుంటూ వెళుతున్న పాదచారుడుని ద్విచక్ర వాహనం ఢీకొనడంతో తీవ్ర గాయాల పాలైన ఘటన టంగుటూరులోని బాపూజీ కాలనీ రిలయన్స్ పెట్రోల్ బంకు వద్ద శుక్రవారం చోటుచేసుకుంది. టంగుటూరు పోలీసులు తెలిపిన వివరాల మేరకు సింగరాయకొండకు చెందిన బాపట్ల శివకుమార్ టంగుటూరులో బస్సు ఎక్కి ఒంగోలు వైపు బయలుదేరి బాపూజీ కాలనీ రిలయన్స్ పెట్రోల్ బంకు వద్ద దిగి రోడ్డు ప్రక్కన నడుచుకుంటూ వెళుతూ ఉండగా, ఏపీ 36 ఆర్ 4124 నంబర్ గల ద్విచక్ర వాహనం పై రవికుమార్ అనే వ్యక్తి నాయుడుపాలెం నుండి రాంగ్ రూట్లో వస్తూ బాపట్ల శివకుమార్ను ఢీకొట్టాడు. దీంతో బాపట్ల రవికుమార్ ఎడమ కాలికి బలమైన గాయాలు తగిలి తీవ్ర రక్తస్రావం అవుతూ ఉండడంతో పోలీసులు అతనిని వైద్యం కోసం రిమ్స్కు తరలించారు. అతివేగంతో రాంగ్ రూట్లో డ్రైవింగ్ చేస్తూ ప్రమాదానికి కారణమైన రవికుమార్ను అరెస్టు చేసి కేసు నమోదు చేశామని టంగుటూరు ఎస్సై నాగమల్లేశ్వరరావు తెలియజేశారు.

ఎస్సీ ఎస్టీ మహిళలకు వడ్డీ లేని రుణాలు

విశాలాంధ్ర-కొండపి : స్వయం సహాయక సంఘాల్లోని ఎస్సీ ఎస్టీ మహిళలకు వడ్డీ లేని రుణాలు ప్రభుత్వం అందిస్తుందని వెలుగు మండల ఏపిఎం బి.గోపీనాథ్ తెలిపారు. స్థానిక ఐకెపి కార్యాలయంలో శుక్రవారం గ్రామ సంఘ సహాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోపీనాథ్ పాల్గొని మాట్లాడారు. ఎస్సీ ఎస్టీలకు సబ్ ప్లాన్ లో భాగంగా జీవనోపాదులు పెంపుదల కోసం ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు అందించనున్నట్లు తెలిపారు. అర్హులైన వారికి పీఎంఈజీపీ, పీఎంఎఫ్ఎంఈ వంటి రుణాల అందిస్తామన్నారు. ప్రభుత్వం ద్వాక్రా మహిళలకు అందిస్తున్న పథకాలు గురించి వివోఏలు గ్రూపు సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు.

గ్రామాల్లో సమస్యల పరిష్కారం

విశాలాంధ్ర-తాళ్లూరు : ప్రభుత్వం ప్రాధాన్యత క్రమంలో గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి, మౌళిక వసతుల ఏర్పాటుకు పల్లె పండుగ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ సుందర రామయ్య అన్నారు. తాళ్లూరు పంచాయితీ పరిధిలో శుక్రవారం పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు. సీసీ రోడ్ల నిర్మాణానికి గ్రామ నాయకుడు ఇడమకంటి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో కొబ్బరి కాయ కొట్టి పనులు ప్రారంభించారు. సర్పంచి మేకల చార్లేస్ సర్జన్, ఏపిఓ మురళి, గ్రామకార్యదర్శి ఐ రమణా రెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

స్వీట్ వార్నింగ్

- మద్యం, మైన్స్, ఇసుక, రేషన్ దందా జోలికి వెళ్లొద్దు
- తప్పుచేస్తే ఎవరిని వదిలిపెట్టను
- కార్యకర్తలకు అండగా ఉండాలి
- ఎమ్మెల్యే, ఎంపీలతో చంద్రబాబు

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : వైకాపా పాలనలో అవినీతి అక్రమాలు వేధింపులకు అంతులేకుండా పోయింది. ప్రభుత్వ వ్యవస్థలను భ్రష్టుపట్టించారు. టీడీపీ కార్యకర్తల నుంచి ముఖ్య నాయకుల వరకు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రజలు కూడా విసుగెత్తిపోయి ఆ ప్రభుత్వాన్ని సాగనంపి అధికారాన్ని మనకప్పగించారు. మనమే తప్పు చేస్తే ఎలా.. మనం ప్రజలకు మంచి చేయాలి. భ్రష్టుపట్టించిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలి. ఈ క్రమంలో కూటమి నాయకులు ఎవరు తప్పు చేసినా ఆ ప్రభావం ప్రభుత్వం మీద, ముఖ్యమంత్రి మీద పడుతుంది. అలాంటి వాటికి తావు లేకుండా ఎమ్మెల్యేలు, ఎంపీలు ఉండాలని, తప్పు చేస్తే ఎవరిని ఉపేక్షించేది లేదని తెలుగుదేశం పార్టీ అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎంపీలకు సీట్ వార్నింగ్ ఇచ్చారు. శుక్రవారం మధ్యాహ్నం మంగళగిరిలో టీడీఎల్పీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎంపీలు, నియోజకవర్గ ఇన్ఛార్జిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు జిల్లాలో మద్యం, మైన్స్, ఇసుక వ్యాపారాల జోలికి వెళ్లకండి. గతంలో మద్యం వ్యాపారాలు ఉన్నవారు నిజాయితీగా వ్యాపారాలు చేసుకోండి అంతే తప్ప ఒకరిని బెదిరించి బలవంతంగా షాపులు తీసుకోవడం, అధికారాన్ని అడ్డం పెట్టుకొని ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే విధంగా వ్యవహరించవద్దని ఎమ్మెల్యేలకు సూచించారు. జిల్లాలో గ్రానైట్ అక్రమ రవాణా మద్యం సిండికేట్లలో కొంత మంది ఎమ్మెల్యేల జోక్యం ఉన్నట్లు ఇంటలిజెన్సీ ద్వారా చంద్రబాబు నాయుడు నివేదిక తెప్పించుకున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ నేపథ్యంలో పశ్చిమ ప్రాంతానికి చెందిన ఒక ఎమ్మెల్యే తీర ప్రాంతానికి చెందిన మరో ఎమ్మెల్యేపై ఆరోపణలు వచ్చిన విషయం విదితమే. అంతేకాకుండా మరికొంతమంది తెలుగుదేశం పార్టీకి చెందిన ముఖ్య నాయకులు ఇసుక, రేషన్ దందా, మద్యం సిండికేట్లలో వారి పాత్రపై కూడా పరోక్షంగా హెచ్చరికలు జారీ చేసినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఎమ్మెల్యేలు, ఎంపీలు మీ పనితీరు బాగుంటే క్రింద నాయకులు, కార్యకర్తల పనితీరు బాగుంటుంది. మీరే క్రమశిక్షణ తప్పితే క్రింద వారు తప్పుతారు. అలాంటి వాటికి తావు లేకుండా జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. గడిచిన ఐదేళ్లలో రాష్ట్రంలో వైకాపా రాక్షస పాలనలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అలా అని ఇప్పుడు మనం కక్ష సాధింపుకు దిగితే వైకాపాకు మనకు తేడా ఉండదు. అప్పుడు రాష్ట్రం రావణ కాష్టంగా మారుతుంది. మనపని అది కాదు. ప్రజలకు మేలు చేయాలి. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలి. ప్రజలు ఎంతో నమ్మకంతో మనకు అధికారాన్ని కట్టబెట్టారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకూడదు. ఈ విషయాన్ని ప్రతి ఎమ్మెల్యే, ప్రతి ఎంపీ గుర్తుంచుకోవాలని సూచించారు.

ప్రజలకు మంచి చేసి మరోసారి అధికారంలోకి వచ్చే విధంగా మనపనితీరు ఉండాలి. అంతే తప్ప కక్షలు కార్పణ్యాలకు పోయి అవినీతి ఆరోపణలకు ఇరుక్కుని ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకొచ్చే వ్యక్తులు ఎవరైనా ఉంటే వారిని ఉపేక్షించేది లేదు. తప్పు ఎవరు చేసినా శిక్ష తప్పదు. అది నాతో సహా. అంటూ ఎమ్మెల్యేలకు సీట్ వార్నింగ్‌లాగా ఇచ్చారు. అదే విధంగా ఆరుసార్లు ముఖ్యమంత్రిగా మూడుసార్లు ప్రధాన మంత్రిగా పనిచేస్తున్న నరేంద్రమోదిని ఆదర్శంగా తీసుకోండి. ఎంత క్రమశిక్షణ ఎంత నిజాయితీతో ఉంటే తప్ప ఈ ప్రజా జీవితంలో ఉండలేరు. అదే విధంగా నేను కూడా నాలుగుసార్లుగా ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఎంత నిజాయితీగా క్రమశిక్షణగా ఉన్నామో మీరు అర్థం చేసుకోవాలి. మీరు అలాగే ఉండాలి. తెలుగుదేశం పార్టీ జెండాను భుజాన వేసుకొని మోసే కార్యకర్తలకు అండగా ఉండాలి. అందరూ సమిష్టిగా సమన్వయంతో పనిచేసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు

బత్తాయి తోటల పునరుద్ధరణకు చర్యలు

విశాలాంధ్ర-తాళ్లూరు : బత్తాయి తోటల పునరుద్ధరణకు తీసుకోవాల్సిన చర్యలపై ఉద్యాన వ్యవసాయాధికారులు రైతులకు శుక్రవారం అవగాహన కల్పించారు. ఎండుకొమ్మల కత్తిరించి, అంతర్గత కలుపు నివారణకు పాటించాల్సిన చర్యలపై, వేరుకుళ్ల తెగులు సోకకుండా అందుకు వాటాల్సిన మందులపై రైతులకు వివరించారు. వ్యవసాయాధికారి ప్రసాదరావు, క్లస్టర్ ఉద్యానవన శాఖాధికారి రవివెంకన్న బాబు, వివిఎ వెంకట సుమ, ప్రకృతి ఇన్చార్జి పి నరసింహులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్స్ పంపిణీ

విశాలాంధ్ర-గిద్దలూరు : మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పొదిలికొండ పల్లెలో 10వ తరగతి చదువుతున్న 30 మంది విద్యార్థులకు అవసరమైన హిందీ స్టడీ మెటీరియల్స్ ను హిందీ ఉపాధ్యాయులు మరియు యశ్వంత్ ఎడ్యుకేషన్ సొసైటీ గౌరవాధ్యక్షులు డాక్టర్ మొగ్గి పిచ్చయ్య తన సొంత నిధులు ఖర్చు చేసి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.వరలక్ష్మమ్మ అధ్యక్షతన శుక్రవారం విద్యార్థులకు పంపిణీ చేశారు. దాత డాక్టర్ మొగ్గి పిచ్చయ్య మాట్లాడుతూ విద్యార్థులు స్టడీ మెటీరియల్స్‌ను సద్వినియోగ పరుచుకొని బాగా చదివి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని, ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్ణయించుకొని లక్ష్య సాధనకు కృషి చేస్తే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారన్నారు. విద్యార్థులకు మోటివేషనల్ స్పీచ్ ఇచ్చారు.

మా దగ్గర వద్దు..

(మొదటిపేజీ తరువాయి)

పాలసీ ప్రవేశపెట్టి మద్యం దుకాణాల పాటతో తక్కువ ధరకు నాణ్యమైన మద్యం అందించాలని ప్రయివేటు వ్యక్తులకు మద్యం దుకాణాలు కేటాయించింది. నూతన ప్రభుత్వంలో మద్యం దుకాణాలు పొందిన ప్రయివేటు వ్యక్తులు ప్రధాన రహదారుల వెంబడి గుడికి బడికి దగ్గరలో మద్యం దుకాణాలు ఏర్పాటు చేయడంతో మళ్ళీ వివాదాలకు కేంద్ర బిందువుగా మద్యం దుకాణాలు ఏర్పాటు అవుతున్నాయని కాలేజీకి, పాఠశాలలకు,గుడికి వెళ్ళే ప్రజలు మందు బాబులతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని ప్రజలు భావిస్తున్నారు. ఇప్పటికే చీరాల పట్టణంలోని యాదవపాలెంలో భాష్యం స్కూల్‌కి అనుకొని మద్యం దుకాణం ఏర్పాటు చేశారు. చీరాల ప్రసాద్ థియేటర్ సమీపంలో ఆంజనేయ స్వామి గుడికి అనుకోని మద్యం దుకాణం ఏర్పాటు చేశారు. చీరాల మండలంలో తోటవారిపాలెంలో చర్చికి 40 అడుగుల దూరంలో మద్యం దుకాణం ఏర్పాటు చేశారు. గతంలో తోటవారిపాలెంలో వున్న మద్యం దుకాణం వివాదాలకు కేంద్రంగా ఉండేది గత ప్రభుత్వంలో ఇక్కడ మద్యం షాపు తొలగించి ఊరి చివర్లో పెట్టగా నూతన ప్రభుత్వం హయంలో మళ్ళీ ప్రధాన రహదారిలో పెట్టడంతో కళాశాలలకు వెళ్ళే ఆడపిల్లల పరిస్థితి ఏమిటో అర్థంకాక ప్రజలు బిక్కు బిక్కుమంటున్నారు.

తోటవారిపాలెం గ్రామ పంచాయతీ లో బీసీలు ఎస్సీలు అత్యధికంగా ఉంటారు వీరి పిల్లలు ప్రధాన రహదరిలోనే నడుచుకుంటూ కళాశాలలకు వెళ్లి వస్తుంటారు. ఇక్కడ మద్యం షాపు ఏర్పాటు చేస్తే మందు బాబులతో ఎన్ని ఇబ్బందులు ఎదుర్కోవాలో అని ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు చిత్త శుద్ధితో ప్రభుత్వ నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకొని నూతనంగా ఏర్పాటు చేస్తున్న మద్యం దుకాణాలు గుడికి బడికి దూరంగా ప్రధాన రహదారుల్లో లేకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

ఏఐటీయూసీ బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్

తోటవారిపాలెంలో ప్రధాన రహదారిలో చర్చికి దగ్గరలో ఏర్పాటు చేసిన మద్యం దుకాణం గ్రామానికి దూరంగా ప్రజలకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి ఏర్పాటు చెయ్యాలి నిత్యం ఈ రోడ్డులో కళాశాలకు విద్యార్థిని విద్యార్థులు రాకపోకలు సాగిస్తారు ఇక్కడ మద్యం దుకాణం ఉంటే మహిళలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంది.

– బాపట్ల జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ నిబంధనలకు లోబడి అనుమతులు తెచ్చుకున్న వ్యాపారులు బడులకు గుడులకు దూరంగా దుకాణాలు ఏర్పాటు చెయ్యాలని, ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా దుకాణాలు ఏర్పాటు చేస్తే భవిష్యత్తులో జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుంది.

– ఎం. ధీన రాజు, ఆల్ ఇండియా అంబేద్కర్ ఆర్మీ

యాదవపాలెంలో భాష్యం స్కూల్‌కు అనుకొని ఏర్పాటు చేస్తున్న మద్యం దుకాణం తొలగించి ప్రజలకు రక్షణ కల్పించాలి నిత్యం విద్యార్థిని విద్యార్థులు స్కూల్‌కి వెళ్లివచ్చే క్రమంలో మహిళలలుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం.

– సీహెచ్ పద్మావతి, స్థానిక మహిళ

విద్యుత్ ఏఈగా అంకబాబు బాధ్యతలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : ముండ్లమూరు మండల విద్యుత్ శాఖ ఏఈగా అంకబాబు నూతన బాధ్యతలు స్వీకరించారు. ఈయన పొదిలి టౌన్ విద్యుత్తు ఏఈగా పనిచేస్తూ బదిలీపై ముళ్ళమూరుకు వచ్చారు. గతంలో ఇక్కడ పని చేసిన విద్యుత్ ఎస్ బ్రహ్మం కొనకనమెట్ల మండలానికి బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా నూతన ఏఈ అంకబాబు మాట్లాడుతూ మండలంలో విద్యుత్ సమస్యలపై తక్షణమే పరిష్కారానికి చొరవ చూపుతామన్నారు. మండలంలో విద్యుత్ వినియోగదారులకు ఎలాంటి సమస్య లేకుండా చూస్తామన్నారు. అనంతరం సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

పల్లె పండుగతో పంచాయతీలు ప్రగతి బాట

విశాలాంధ్ర-ముండ్లమూరు : పల్లె పండుగతో పంచాయతీలు ప్రగతి బాట పట్టనున్నాయని ఒంగోలు డియల్ పిఓ పద్మావతి చెప్పారు. మండలంలోని చింతలపూడి. ఉమా మహేశ్వరపురం, ఉల్లగల్లు, బొప్పూడివారిపాలెం, ఈదర గ్రామాలలో శుక్రవారం పల్లె పండుగ కార్యక్రమంలో సిసి రోడ్లకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చెప్పారు. ఎంపీడీఓ ఆర్ జనార్దన్ మాట్లాడుతూ గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి పంచాయతీ తీర్మాలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ ఎం వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పిటిసి వరగాని పౌలు, ఈదర సర్పంచి వంగల పద్మావతి, మాజీ సర్పంచి ఇందూరు పిచ్చిరెడ్డి, ఎంపీటీసీ పెద్ద అంజయ్య, దేవినేని కోటి, వేముల శ్రీనివాసరావు, వేముల జానకి రామయ్య, మాజీ సర్పంచి జిల్లెలమూడి చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

పల్లెల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

గూడూరి ఎరిక్షన్ బాబు

విశాలాంధ్ర-పుల్లలచెరువు : పల్లెల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని టీడీపీ మండల అధ్యక్షులు పయ్యావుల ప్రసాదు అన్నారు. పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలలో భాగంగా యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు పుల్లలచెరువు మండలం చెన్నంపల్లి, చాపలమడుగు, కొత్తూరు, నాయుడుపాలెం, కవలకుంట్ల, గంగవరం, కొమరోలు, పుల్లలచెరువు గ్రామాలలో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు పుల్లలచెరువు మండల టీడీపీ అధ్యక్షులు పయ్యావుల ప్రసాద్ రావు, తెలుగురైతు రాష్ట్ర కార్యదర్శి కాకర్ల కోటయ్య, టీడీపీ కూటమి నాయకులు కలిసి శంకుస్థాపన చేశారు. యర్రగొండపాలెం నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా గ్రామ స్థాయిలో తీసుకున్న తీర్మానాలతో ఈ పనులను ప్రారంభించినట్లు వారు తెలిపారు. రాబోయే రోజులలో నియోజకవర్గంలో మరిన్ని రోడ్లను వేసి ప్రజల సౌకర్యార్థం రోడ్ల సమస్య లేకుండా కూటమి ప్రభుత్వం చేస్తుందని తెలిపారు. మండల ప్రజా పరిషత్ అధికారి వసంత నాయక్ మండల అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామ సర్పంచి ఓబులేసు ఉప్పల హనుమంతరావు ఆకుల వెంకటేశ్వర్లు కొలకలూరు కుమారు కె ఎల్లయ్య మేడికొండ అనిల్ మాజీ ఎంపీటీసీ ఇదే మా టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణ పోలీసు లక్ష్యం

- ఎస్ఐ కిషోర్ బాబు

విశాలాంధ్ర-పామూరు : శాంతి భద్రతల పరి రక్షణలో భాగముగా జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు నాలుగు టీములు ఏర్పడి పట్టణంలో గస్తీ తిరుగుతూ శివారు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని ఎస్ఐ టి.కిషోర్ బాబు తెలిపారు. దొంగతనాల నియంత్రణకు అన్ని రకాల ముందస్తు చర్యలను తీసుకుంటున్నట్లు ఎస్సై తెలిపారు. ఇతర గ్రామాలకు వెళ్ళేటప్పుడు ఇండ్లలో విలువైన వస్తువులను ఉంచరాదన్నారు. అనుమానస్పద వ్యక్తులు తారసపడినప్పుడు 112/ 100కు డయల్ చేయడమో లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వడమో చేయాలని ఎస్ఐ కిషోర్ బాబు తెలియజేశారు.

చంద్రబాబు సమీక్షకు తరలివెళ్లిన గొట్టిపాటి లక్ష్మి

విశాలాంధ్ర-దర్శి : మంగళగిరి టిడిపి కార్యాలయంలో శుక్రవారం జరిగిన పార్టీ ఎంపీలు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు నియోజకవర్గాల ఇన్చార్జులు ముఖ్య నేతలతో జరిగిన విస్తృతస్థాయి సమీక్ష సమావేశంలో దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ హాజరయ్యారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అధ్యక్షతనఈ కార్యక్రమం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు దిశా నిర్దేశం చేశారు. నాలుగు నెలల కూటమి ప్రభుత్వం పనితీరు ప్రజా స్పందన పై చర్చించారు. ఆంధ్రరాష్ట్ర సమగ్ర అభివృద్ధి సంక్షేమం ధ్యేయంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు చేయాల్సిన అంశాలపై అధినేత చంద్రబాబు నాయుడు నేతలకు వివరించారు. ప్రజల్లో కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే విధంగా నేతలు వ్యవహరించకూడదని ఆదేశించారు. ఈ సమావేశంలో అధినేత చంద్రబాబు నాయుడు తో పాటు యువనేత విద్యాశాఖ మాత్యులు పార్టీ కేంద్ర ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సీనియర్ మంత్రి పాల్గొన్న ఈ సమావేశంలో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని ఇరుసల గుండం ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ-2 బరిగా నరసింహారావు శుక్రవారం తనిఖీ చేశారు. పాఠశాలలోని పలు రికార్డులు పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకం పై అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారి ద్వారా జవాబులు రాబట్టారు. ఉపాధ్యాయులకు సూచన సలహాలు చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'పొలం పిలుస్తోంది'

విశాలాంధ్ర-రాచర్ల : రాచర్ల మండలంలోని అనుముల వీడు మరియు గుడిమెట్ల గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి షేక్. అబ్దుల్ రఫీక్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా గ్రామంలో సాగు చేసినటువంటి కంది, ప్రత్తి, వరి పంటలను సందర్శించి, వాటిలో గల తెగుళ్ళు మరియు పురుగుల యొక్క సమగ్ర యాజమాన్య పద్ధతులను గురించి రైతులకు వివరించడం జరిగింది. అనంతరం గ్రామ సభ నిర్వహించడం జరిగింది ఈ గ్రామ సభలో మండల వ్యవసాయ అధికారి షేక్. అబ్దుల్ రఫీక్ గారు మాట్లాడుతూ రబీ సీజన్లో పప్పు శనగ వేసేటువంటి రైతులు తప్పనిసరిగా విత్తన శుద్ధి చేసుకోవాలని తెలిపారు, పప్పు శనగ కిలో విత్తనానికి టెబ్యూకొనజోల్ 5.4శాతం డబ్ల్యూ.డబ్ల్యూ. ఎఫ్. ఎస్. 0.4 ఎం ఎల్ లేదా టెబ్యూకొనజోల్ 15శాతం, జైనెబ్ 57శాతం డబ్ల్యూ.డి. జి. 0.4 గ్రాములు కలిపి విత్తుకోవడం ద్వారా వేరు కుళ్ళు మరియు ఎండుతెగులు ఆశించకుండా చేయవచ్చునని తెలిపారు

ప్రైవేటు కార్యక్రమంలో 'దద్దాల'

విశాలాంధ్ర-పామూరు : స్థానిక పువ్వాడి రాధాకృష్ణ కన్వెన్షన్ హాల్లో పబ్బతి సూర్య నారాయణ, లక్ష్మీల కుమార్తె గీతా లహరి వివాహ మహోత్సవ వేడుకలు వైభవముగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకలలో కనిగిరి వైసీపీ ఇంచార్జి శిదద్దాల నారాయణ యాదవ్, మండల వైసీపీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి, వైసీపీ యువజన మండల అధ్యక్షులు, పట్టణ ఉప సర్పంచ్ యాదాల వెంకట సాయిలు నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. వైసీపీ సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి,పట్టణ అధ్యక్షులు షైక్ చాంద్ బాషా, బూతుకమిటీ అధ్యక్షులు గట్లా విజయభాస్కర్ రెడ్డి, చెనికల శ్రీనివాసులు, ఖాదర్ బాషా, బారా షరీఫ్, గాజులపల్లి శ్రీనివాసరెడ్డి, షైక్ ఖాజావలి, మంచికంటి మధుసూదన్ రావు, దర్శి సుబ్రహ్మణ్యం, వైభవ్ రవి, షేక్ కాలేషా, షైక్ రసూల్ ఎస్సీ నాయకులు కటికల వెంకట రత్నం, నాగిరెడ్డి పల్లి సర్పంచ్ సైకం స్వర్ణ ఏడుకొండలు రెడ్డి, వాకమర్ల రాజశేఖర్‌రెడ్డి, సోషల్ మీడియా సభ్యులు మర్రి రాజు, రాచకొండ మహేంద్ర తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు.

HINDUJA HOUSING FINANCE

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీస్: 167-169, 2వ అంతస్తు, అన్నా సలై, లిటి ల్ సైదాపేట్, చెన్నై-600 015, బ్రాంచ్ చిరునామా: 51/12-12-ఇ3, 2వ అంతస్తు, తిలక్‌నగర్, రెవిన్యూ కాలనీ, వార్డ్ సం.51, విద్యుత్ భవన్ ఎదుట, ఆంధ్రాబ్యాంక్ పైన, కర్నూలు-518002

డిమాండ్ నోటీసు

మీరు, క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు ఈ కింద వివరించినట్లుగా మీ యొక్క స్థిర ఆస్తి(లు)ని తనఖా పెట్టుట ద్వారా ఆస్తి సౌకర్యం(లు)పై హెచ్‌హెచ్ఎఫ్ఎల్ నుండి హోమ్‌లోన్/లోన్ వినియోగించుకున్నారు. ఈ మొత్తాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనారు; మీ రుణాలు నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడ్డాయి. బకాయి పడిన మొత్తాలను తిరిగి రాబట్టుకునేందుకు సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 కింద చివరిగా తెలిసిన మీ యొక్క చిరునామాలకు పంపిన డిమాండ్ నోటీసు అందజేయబడక తిరిగి పంపబడినది. అందువేత ప్రత్యామ్నాయ సర్వీసుగా ఈ నోటీసులోని అంశాలను సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నిబంధనలు, 2002 నిబంధన 3(1)తో చదివే చట్టంలోని సెక్షన్ 13(2) కింద ఇచ్చట ప్రచురించబడుచున్నవి. రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు, హామీదారులు, సెక్యూరిటీలు, మొత్తం బకాయిలు, సెక్షన్ 13 (2) కింద పంపిన డిమాండ్ నోటీసు మరియు క్లెయిమ్ చేసిన మొత్తం మొదలైన వాటి వివరాలు ఈ కింద ఇవ్వబడ్డాయి :

వ.సం.	రుణగ్రహీత, సహ-రుణగ్రహీత/హామీదారు పేరు/ రుణఖాతా నం./రుణం మొత్తం/బ్రాంచ్	ఎన్‌పిఏ తేదీ	డిమాండ్ నోటీసు తేదీ & బకాయి మొత్తం
1	1.శ్రీ పుల్లగూర చిరంజీవి, తండ్రి పి.నారాయణ, (రుణగ్రహీత), 2. శ్రీమతి పుల్లగూర సుధారాణి, భర్త పుల్లగూర చిరంజీవి (సహ-రుణగ్రహీత). ఇద్దరి చిరునామా: ఆర్/ఓ హెచ్.నం.: 2-53, రాజుపాలెం లక్ష్మీపురం (గ్రామం), చీమకుర్తి(మండలం), ప్రకాశం జిల్లా, ఏపి-523226. రుణఖాతా సంఖ్య:AP/ONG/ONGL/A000000128	05.09.2024	10/10/2024, తేదీ :10.10.2024 నాటికి రూ.8,03,779/- (ఎనిమిది లక్షల మూడువేల ఏడు వందల డెబ్బై తొమ్మిది రూపాయలు మాత్రమే)
	ఆసక్తి సృష్టించబడిన హామీగా పెట్టిన ఆస్తి వివరాలు: "ప్రకాశం జిల్లా-మార్కాపురం రిజిస్ట్రేషన్ జిల్లా, చీమకుర్తి-సబ్ జిల్లా, చీమకుర్తి మండలం, రాజుపాలెం లక్ష్మీపురం గ్రామం, డి.నం: 149/3, డోర్ నం: 2-53, 121 చదరపు గజాల విస్తీర్ణపు స్థలం. హద్దులు: తూర్పు: పుల్లగూర రామకృష్ణ ఇల్లు, పడమర: సిమెంటు రోడ్డు, ఉత్తరం: మద్దుమాల వెంకాయమ్మ, దక్షిణం: గొర్రెముచ్చు వెంకటరావు ఇల్లు. ఈ సరిహద్దుల పరిధిలో అన్ని అనుభవ, దారి హక్కులతో 121 చదరపు గజాల విస్తీర్ణపు స్థలం. ఇందులో 840 చదరపు అడుగుల ఆర్.సి.సి. భవనం"		
2	1.శ్రీ ఉక్కూరి పేతురు తండ్రి ఉక్కూరి నల్లయ్య (రుణగ్రహీత). 2. శ్రీమతి యెర్రబల్లి కేజియా, భర్త ఉక్కూరి పేతురు (సహ-రుణగ్రహీత). ఇద్దరి నివాసం: ఆర్/ఓ హెచ్.నం: 2-123/ఎ, వేమవరం (గ్రామం), మద్రిపాడు (మండలం), ప్రకాశం జిల్లా, పిన్‌కోడ్-52311. రెఫ్: అప్లికేషన్ సంఖ్య: AP/ONG/ONGL/A000000246	05.09.2024	10/10/2024, తేదీ :10.10.2024 నాటికి రూ.5,82,515/- (ఐదు లక్షల ఎనభై రెండువేల ఐదువందల పదిహేను రూపాయలు మాత్రమే)
	ఆసక్తి సృష్టించబడిన హామీగా పెట్టిన ఆస్తి వివరాలు: "ప్రకాశం జిల్లా-ఒంగోలు రిజిస్ట్రేషన్ జిల్లా, పొదిలి-సబ్ జిల్లా, మద్రిపాడు మండలం, వేమవరం గ్రామం మరియు పంచాయతీ, వేమవరం గ్రామ పంచాయతీ, ఎస్.నం: 430, అసెస్మెంట్ సం: 373, డి.నం: 2-123/ఎ, 106.33 చదరపు గజాల విస్తీర్ణపు కొలత స్థలం. హద్దులు: తూర్పు: ఉక్కూరి ప్రభాకర్ ఇల్లు-ఈ పక్కన 33 అ॥లు, పడమర: బోడిపోగు కృపమ్మ ఇల్లు - ఈ పక్కన 33అ॥లు, ఉత్తరం: యర్రగుంట్ల బ్రహ్మయ్య ఇల్లు-ఈ పక్కన 29 అ॥లు, దక్షిణం: రోడ్డు- ఈ పక్కన 29 అ॥లు. ఈ సరిహద్దుల పరిధిలో అన్ని అనుభవ, ఫిక్చర్స్ హక్కులతో 106.33 చదరపు గజాల విస్తీర్ణపు స్థలం. ఇందులో 552 చదరపు అడుగుల ఆర్.సి.సి. భవనం"		

చట్టంలోని సెక్షన్ 13(2) కింద నోటీసు జారీ చేసిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలో మొత్తం బాకీ చెల్లించవలసిందిగా పై రుణగ్రహీత/లకు సూచించడమైనది. విఫలమైన పక్షంలో సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క నిబంధనల ప్రకారం పైన ప్రస్తావించిన 13 (2) సెక్షన్ కింద జారీ చేసిన నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు ముగిసిన పిమ్మట తదుపరి చర్యలు తీసుకోబడునని తెలియజేయడమైనది.

తేదీ : 19.10.2024, ప్రదేశము : కర్నూలు సం/- అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

బాల్యవివాహాలు చేస్తే కఠిన చర్యలు

సిఐ హజరత్తయ్య

విశాలాంధ్ర-సింగరాయకొండ : ప్రపంచవ్యాప్త బాల్య వివాహాల నిరోధక దినోత్సవం సందర్భంగా సాంత్వనా సేవా సమితి ఆధ్వర్యంలో సింగరాయకొండ మండల పరిధిలోని సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం వద్ద శుక్రవారం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో సిఐ హజరత్తయ్య పాల్గొని అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాల్యవివాహాలు చేయడం వలన ఆడపిల్లల జీవితం మీద దారుణమైన ప్రభావం ఉంటుందని, ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే వెంటనే తెలియపరచాలని కోరారు. బాల్య వివాహం చేసిన వారికి, మరియు చేసుకున్న వారికి రెండు సంవత్సరాలు జైలు శిక్ష, లక్ష రూపాయల వరకు జరిమానా విధించబడుతుందని తెలిపారు. అదేవిధంగా మీకు బాల్య వివాహాల వివరాలు తెలిసినట్లయితే వెంటనే బాల్య వివాహాల నిరోధక అధికారులను సంప్రదించినట్లయితే తగు చర్యలు చేపడుతారని సూచించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ జయ కుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్ రిజ్వానా పాల్గొన్నారు.

ఘనంగా వాల్మీకి జయంతి

విశాలాంధ్ర-గిద్దలూరు : స్థానిక శాఖా గ్రంథాలయంలో గురువారం నాడు వాల్మీకి జయంతి కార్య క్రమం ఘనంగా నిర్వ హించటం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకురాలు ప్రసన్న కుమారి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళిఅర్పించారు. గ్రంథపాలకురాలు మాట్లాడుతూ వాల్మీకి అసలు పేరు రత్నాకరుడు. ఆయన ప్రారంభంలో దొంగగా జీవనాన్ని కొనసాగించేవాడు. కుటుంబాన్ని పోషించేందుకు రత్నాకరుడు అడవుల్లో దారుల్లో ప్రయాణికులను దోపిడీ చేసేవాడు. ఈ నిజం తెలుసుకున్న రత్నాకరుడు బాధపడి మార్పు చేసుకునేందుకు ప్రయత్నించాడు. నారదుడి సలహా ప్రకారం, రత్నాకరుడు ధ్యానంలో "రామ" అనే మంత్రాన్ని జపించడం ప్రారంభించాడు. దీని ప్రభావంతో చాలా కాలం తపస్సు చేసిన రత్నాకరుడు వాల్మీకం (చెట్టటి పురుగులు) కప్పినట్లు మారిపోయాడు, అందుకే ఆయన వాల్మీకి అనే పేరు పొందారు. ఈ కార్యక్రమంలో పాఠకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

డిస్ లెక్సియాపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-కంభం : పిల్లల భాషణ వైకల్యాలపై అప్రమత్తంగా ఉండాలని, వారిని అర్థం చేసుకుని అండగా నిలవాలని ఎంఈఓ బి.మాల్యాద్రి అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం డిస్ లెక్సియా అవేర్నెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్పెషల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయురాలు నూర్జహాన్ మాట్లాడుతూ సాధారణ పిల్లలలో సైతం డిస్ లెక్సియా, డిస్ క్యాలిక్లియా మరియు డిస్ గ్రాఫియా లాంటి వైకల్యాలతో నిర్దిష్ట అభ్యసన సామర్థ్యాలు లేకపోవడాన్ని పాఠశాల స్థాయిలో గుర్తించ వచ్చనీ, అటువంటి వారికి ప్రత్యేక బోధన చేయడం ద్వారా వారిలో పురోభివృద్ధి సాధించవచ్చని తెలిపారు. అనంతరం కందులాపురం సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బి.మాల్యాద్రి, సిఆర్పి మురళీమోహన్, ఉపాధ్యాయులు నూర్జహాన్, శారదాదేవి,సుహాసిని, శరణమ్మ,ఈశ్వరి, కె.కిరణ్ కుమార్, ఖాసింబీరా, పరికుంట్ల వెంకటేశ్వర్లు, అరుణ్ కుమార్, ఫిజికల్ డైరెక్టర్లు మురళీకృష్ణ, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

వరిలో రసం పీల్చే పురుగులను నివారించాలి

విశాలాంధ్ర-కొండపి : రైతులు తాము సాగు చేసిన వరి పంటలో రసం పీల్చే పురుగులను నివారించుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి డి.విజయ్ కుమార్ సూచించారు. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మండలంలోని మిట్టపాలెం గోగినేని వారి పాలెం గ్రామాల్లో వ్యవసాయ శాఖ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో శుక్రవారం వరి చేలను పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి డి విజయ్ కుమార్ రైతులకు పలు సూచనలను చేసి సలహాలు ఇచ్చారు. వరి పంటలో అక్కడక్కడ దుబ్బులు ఎర్రగా మారినట్లు గమనించినట్లు తెలిపారు.

భూగర్భ జలాల నీటిమట్టం పెంచాలి

కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

విశాలాంధ్ర-ఒంగోలు : భూగర్భజలాలను అధికంగా వినియోగించిన గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టి తిరిగి నీటిమట్టం పెరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా చెప్పారు. ఇందులో భాగంగా మార్కాపురం మండలంలోని నికరంపల్లిని మోడల్ గ్రామంగా ఎంపిక చేశామన్నారు. ఈ గ్రామంలో భూగర్భ నీటిమట్టం పెంచడానికి తీసుకోవలసిన చర్యలపై శుక్రవారం ప్రకాశం భవనంలోని తన ఛాంబర్‌లో సంబంధిత అధికారులతో ఆమె ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో మొత్తం 57 గ్రామాలలో పరిమితికి మించి భూగర్భజలాలను వినియోగించినట్లు గుర్తించామని భూగర్భ జలవనరుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ విద్యాసాగర్ కలెక్టర్‌కు తెలిపారు. వీటిలో 14 గ్రామాల్లో రిలయన్స్ ఫౌండేషన్, పార్ట్స్, ఎఫర్డ్ సంస్థలు ఇప్పటికే అధ్యయనం చేసి వాటర్ బడ్జెట్ ప్రణాళికను రూపొందించాయని ఆయన చెప్పారు. ఈ జాబితాను పరిశీలించిన కలెక్టర్ నికరంపల్లిని మోడల్ గ్రామంగా ఎంపికచేసి భూగర్భ నీటిమట్టం పెరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ దిశగా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. కేవలం భూగర్భ నీటిమట్టం పెంచడానికే పరిమితం కాకుండా స్థానిక నీటి వనరులను బట్టి సాగుచేయాల్సిన పంటలపై రైతులకు అవగాహన కూడా కల్పించాలని కలెక్టర్ చెప్పారు. అదేవిధంగా వ్యవసాయం పైడే కాకుండా దాని అనుబంధ రంగాలలోనూ జీవనోపాధి పెరిగేలా ప్రణాళిక రూపొందించాలని ఆమె ఆదేశించారు. జిల్లాలో భూగర్భ నీటి మట్టం పెంచేందుకు చేపడుతున్న ఈ కార్యక్రమాలు ఉద్యమ రీతిలో ముందుకు తీసుకువెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఈ దిశగా ప్రజలకు అవగాహన కల్పించి వారిని భాగస్వాములను చేయాలని చెప్పారు. ఇందులో భాగంగా ఈ నెల 23వ తేదీన నికరంపల్లిలో గ్రామసభ నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని ఆమె చెప్పారు. ఈ సమావేశంలో డ్వామా పి.డి. జోసఫ్ కుమార్, ఏ.పి.ఎం.ఐ.పి. పి.డి. పి.వి.రమణ, జడ్పి. సి.ఈ.ఓ చిరంజీవి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, జిల్లా ఉద్యాన అధికారి గోపీచంద్, ఆర్.డబ్ల్యు.ఎస్. ఎస్.ఈ. (ఇన్చార్జి) డి.వెంకటరమణ, ఇరిగేషన్ అధికారులు, రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధులు వెంకట బాబూరావు, నవీన్, పార్ట్స్ ప్రతినిధి సునీల్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

అభ్యసన వైఫల్యాలపై విద్యార్థులకు అవగాహన

ఎంఈఓ - 2 నరసింహారావు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండల కేంద్రమైన కొనకనమిట్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను, శుక్రవారం ఎంఈఓ 2 బిరిగా నరసింహారావు సందర్శించారు. అభ్యాసన వైఫల్యాలపై విద్యార్థులకు అవగాహనకల్పించారు. చదవడం, రాయడం, తప్పులు లేకుండా పలకడం వంటివి విద్యార్థులకు అవగాహన కల్పించారు. వారికి సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు డి.సుజాత ఉపాధ్యాయులు, పద్మజ, జయలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

నీట మునిగిన పంట పొలాలు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : అల్పపీడనం కారణంగా కురిసిన ముసురు వర్షాలకు మండలంలో నీట మునిగిన పంట పొలాలను శుక్రవారం మండల వ్యవసాయ అధికారి కె ప్రసన్న రంగ లక్ష్మి పరిశీలించారు. మండలంలోని గోట్ల గట్టు, కాట్రగుంట గరిమినపెంట, నాగంపల్లి, చిన్న మన గుండం, నాయుడుపేట, వింజవర్తిపాడు,గ్రామాలలో పంట పొలాలను పరిశీలించారు. పంటలు నష్టాలను అంచనా వేసి, ఉన్నతాధికారులకు నివేదికలు పంపుతామని ఆమె ఈమెతో పాటు ఏఈఓలు రమాకాంత్, విక్రం ఆయా గ్రామాల గ్రామ వ్యవసాయ సహాయకులు ,ఆయా గ్రామాలు రైతులు పాల్గొన్నారు.

వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరా

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలో విద్యుత్ వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరా చేయటం జరుగుతుందని దర్శి డివిజన్ ఈ ఈ పి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఎక్కడైనా విద్యుత్ లో అంతరాయం ఏర్పడిన సిబ్బంది వెంటనే స్పందించి విద్యుత్ సరఫరా చేయాలన్నారు. దర్శి విద్యుత్తు ఏ డి ఏ కే పిచ్చయ్య మాట్లాడుతూ మొండి బకాయిలపై ప్రత్యేక దృష్టి సారించి వసూళ్లుచేయాలన్నారు. అక్రమ విద్యుత్తు వాడకం వినియోగ దారులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలంలో ఎక్కడైనా తీగలు తెగిపడిన, స్తంభాలు విరిగిపడిన, వంగిపోయిన సిబ్బంది వెంటనే వాటి మరమ్మతు లు చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఈ అంకబాబు, సబ్ ఇంజనీర్ ఇమ్మానియేల్ బాబు, ఎల్ ఐ సాంబయ్య, లైన్ మాన్ లు ఆంజనేయులు, కోటేశ్వరరావు, నాయకు, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సమస్యలకు 'మునగాకు' పరిష్కారం

విశాలాంధ్ర-కంభం : కంభం పట్టణంలోని అంగనవాడి సెంటర్ నెంబర్ 8 నందు సూపర్వైజర్ వి. చెంచులక్ష్మి ఆధ్వర్యంలో శుక్రవారం మునగాకుతో వంటకాలు తయారు చేసి తల్లులకు గర్భవతులకు బాలింతలకు మునగాకు వంటకాల గురించి చెప్పడం జరిగింది. మునగాకు లో వుండే పోషకాల గురించి వివరించడం జరిగింది.

మద్యం షాపు వద్దని మహిళల ఆందోళన

విశాలాంధ్ర-తర్లుపాడు : మండల కేంద్రమైన తర్లుపాడులోని స్థానిక ముదిరాజ్ బిసి కాలనికి వెళ్లే దారిలో ఉన్న కొప్పుల అల్లూరి రెడ్డి స్థలంలో వైన్ షాపు పెట్టేందుకు షాప్ యజమానులు ప్రయత్నిస్తుండగా. ముదిరాజ్ కాలనీ ప్రజలు వైన్ షాపును ఇక్కడ పెట్టొద్దని అడ్డుకోవడం జరిగింది. దీంతో ఇంచార్జ్ ఎస్సైగా కొనసాగుతున్న కేకే మిట్ట ఎస్సై రాజకుమార్ సంఘటన స్థలానికి హుటాహుటిన చేరుకొని అక్కడివారితోసంప్రదించి వారి సమస్యపై పూర్తి క్లారిటీ ఇవ్వడంతో వారు వెనుదిరిగి వెళ్లడం జరిగింది. ఇదే స్థలంలో గతంలో పది సంవత్సరాలు పాటు వైన్ షాప్ కొనసాగిందని అప్పుడు లేని ఇబ్బందులు, ఇప్పుడు ఎందుకు తలెత్తుతాయని పోలీసు అధికారులు ఆందోళన కారులతో అన్నారు.

ఇది ప్రభుత్వపరంగా నిబంధనలకు అనుగుణంగా ఏర్పాటు చేయబడిన వైన్ షాప్ అని, ఇది బెల్ట్ షాప్కాదని ఆందోళనకారులతో పోలీస్ సిబ్బంది తెలియప రచి ఆందోళన కారులను విరమింపజేసి, షాప్ యధా ప్రకారంగా కొనసాగే విధంగా చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజ్ కుమార్, పోలీస్ సిబ్బంది, ఎక్సైజ్ శాఖ అధికారులు, షాప్ యజమానులు కే రామిరెడ్డి, పరమేశ్వరరెడ్డి, స్థల యజమానులు కొప్పుల కాశిరెడ్డి, కొప్పుల గోపాల్ రెడ్డి, ముదిరాజ్యాలనీ మహిళలు, యువకులు పాల్గొన్నారు.

భూసమస్యల పరిష్కారంలో అలసత్వం వద్దు

జాయింట్ కలెక్టర్ ప్రఖర్‌జైన్

విశాలాంధ్ర – బాపట్ల : భూ సమస్యలను పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. జిల్లాస్థాయి రెవెన్యూ సదస్సు శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. భూసమస్యలు పరిష్కరించాలని కోరుతూ కార్యాల యాలకు వచ్చే వారి పట్ల నిర్లిప్తంగా ఉండరాదని ఆయన హెచ్చరించారు. బాధితుల సమస్యలు పరిశీలించిన పరిష్కరించాలన్నారు. పరిష్కారం కాని అర్జీలు పునరావృతం అవుతున్నాయని చెప్పారు. ప్రజలు సంతృప్తి చెందేలా వారి అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలని సూచించారు. ఒకే ప్రాంతం నుంచి పలుమార్లు అర్జీలు వస్తుంటే కలెక్టరేట్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించి బాధితుల సమస్యలు పరిష్కరించడంతోపాటు సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. రెవెన్యూ అధికారులు, సిబ్బంది డిప్యుటేషన్ కావాలని సిఫార్సులు చేస్తే సీసీఎల్ఏకు సరెండర్ చేస్తామని స్పష్టం చేశారు. రేషన్ దుకాణాలలో సమస్యలపై నమోదైన 142 అర్జీలను పరిష్కరించాలన్నారు. చౌక దుకాణాలలో ఖాళీలను షెడ్యూల్ ప్రకారం భర్తీ చేయాలన్నారు. ఖరీఫ్ సీజన్‌లో 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని ప్రభుత్వం లక్ష్యం కాగా ఆ మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు మంచి ధర కల్పించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. 150 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, రైతుల కోసం కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఆయా శాఖల జిల్లా అధికారులు, బాపట్ల, చీరాల, రేపల్లె ఆర్డీవోలు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

22 నుండి భూసమస్యలపై గ్రామసభలు

విశాలాంధ్ర-పర్చూరు: భూములు రీసర్వే జరిగిన గ్రామాల్లో సమస్యలపై 22వ తేదీ నుండి గ్రామసభలు జరుగుతాయని తహశీల్దార్ పి.బ్రహ్మయ్య శుక్రవారం ప్రకటనలో తెలిపారు. జిల్లా పాలనాధికారి ఆదేశాల మేరకు రెవెన్యూ గ్రామసభలు నిర్వహిస్తున్నామన్నారు. రైతులు రీసర్వేలో సమస్యలున్నట్లయితే అర్జీలను అందించి రసీదు తీసుకొని గ్రామసభలకు హాజరుకావాలని తెలిపారు. గ్రామసభలు 22న దేవరపల్లి, 23న అడుసుమల్లి, 24న గర్నెపూడి, 25న గొల్లపూడిలో జరిగే గ్రామసభలకు అర్జీదారులు హాజరుకావాలని తహశీల్దార్ కోరారు.

పర్చూరులో సిమెంట్ రోడ్లకు శంకుస్థాపన

విశాలాంధ్ర-పర్చూరు: పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పర్చూరు, ఇందిరాకాలనీ, అంబేద్కర్‌నగర్, లక్ష్మీపురం, నెహ్రూ నగర్, ఎస్టీ కాలనీలో రూ.కోటితో 7 సిమెంట్ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చొరవతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని కూటమి నాయకులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రద్యుమ్నకుమార్, ఈఓఆర్డీ కొసనా సత్యనారాయణ, సర్పంచ్ మల్లా అంజమ్మ, జనసేన నాయకులు ఆలా అనిల్‌కుమార్, పెదపూడి విజయకుమార్, టీడీపీ నాయకులు ఏవీ కృష్ణ, షేక్ షంషుద్దీన్, కోడూరి శేషబ్రహ్మచారి, ప్రజాప్రతినిధులు, అధికారులు ఉన్నారు.

ఎస్ఎంఎల్‌జె కళాశాల అర్థికశాస్త్ర అధ్యాపకురాలికి డాక్టరేట్

విశాలాంధ్ర – చీరాల : ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ద్వారా "మత్స్యకారుల సంఘం యొక్క ఆర్థిక అభివృద్ధి ఆంధ్రప్రదేశ్ ప్రకాశం జిల్లాలో ఒక అధ్యయనం" అనే శీర్షికపై ఏ. భారతీదేవి మా గ్దదర్శకంలో గారపాటి మంజుల దేవి డాక్టరేట్ పొందటం శుభపరిణామమని సెయింట్ మార్క్స్ లూథరన్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గారపాటి పుష్పరాజు అన్నారు. గారపాటి మంజుల దేవి డాక్టరేట్ పొందిన సందర్భంగా ప్రిన్సిపాల్ పుష్పరాజ్ కళాశాలలో అభినందన సభ నిర్వహించారు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ద్వారా సోషల్ సైన్సెస్ ఫ్యాకల్టీలో ఎకనామిక్స్ విభాగంలో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పీహెచ్‌డి పొందిన సంద ర్భంగా సహచర అధ్యాపక,అధ్యాప కేతర సిబ్బంది విద్యార్థులు, ఆత్మీయులు స్నేహితులు బంధు వులు మంజులాదేవికి శుభాకాంక్ష లు తెలుపుతూ అభినందించారు.

పారిశుద్ధ్య పట్టణంగా రేపల్లె

మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు

విశాలాంధ్ర – రేపల్లె : స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో భాగంగా రేపల్లె పట్టణంలో పారిశుద్ధ్య రహిత పట్టణంగా రేపల్లెను తీర్చిదిద్దేందుకు ప్రజలు అధికారులకు సహకరించాలని రేపల్లె పురపాలక సంఘ కమిషనర్ కాకర్ల సాంబశివరావు అన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ పల్లె–పెనుమూడి రోడ్డులో చాలా రోజులుగా పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని, కొబ్బరి బొండాలు తొలగింపు చర్యలు చేపట్టామని తెలిపారు. ప్రజలు, వ్యాపారస్తులు తమ షాపులు ,ఇళ్ళముందు చెత్తా చెదారాన్ని, వ్యర్థ పదార్థాలను ప్లాస్టిక్ కవర్లను ఖాళీ స్థలాల్లో మురుగు కాలువల్లో వేస్తున్నారని, దీంతో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా నీరు పారుదల లేక మురుగునీరు నిలిచిపోతున్నదని కమిషనర్ అన్నారు. గృహ యజమానులు, వ్యాపారస్తులు తమ ఇంటి వద్ద షాపుల ముందు చెత్తాచెదారాన్ని పడవేయ కుండా పొడి చెత్త,తడి చెత్త డబ్బాలలో వేసి వార్డుల్లో చెత్త సేకరించే పారిశుద్ధ్య కార్మికులకు అందజేయాలని కమిషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రతిరోజు పట్టణంలో 10 టన్నుల చెత్త సేకరణ జరుగుతుందని, ఇప్పటి వరకు 80 టన్నుల చెత్తను డంపింగ్ యార్డు నుండి గుంటూరు కార్పొరేషన్‌కు తరలించడం జరిగిందని తెలిపారు. స్వచ్ఛ రేపల్లె – సుందర రేపల్లె పారిశుద్ధ్య రహిత రేపల్లెకు. ప్రజలు మున్సిపల్ అధికారులకు సహకరించాలని కమిషనర్ కోరారు. సమావేశంలో మున్సిపల్ పారిశుద్ధ్య శాఖ అధికారి ఏ రామచంద్రరావు పాల్గొన్నారు.

బలిజేపల్లిలో సీసీరోడ్డుకు శంకుస్థాపన

విశాలాంధ్ర – వేమూరు : పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మండలంలోని బలి జేపల్లి గ్రామంలో శుక్రవారం పంచాయతీ సర్పంచ్ బొజ్జ వెంకా యమ్మ, పంచాయతీ పాలకవర్గ సభ్యులు సీసీరోడ్డుకు శంకుస్థాపన చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన 20 లక్షల రూపాయల నిధులతో సీసీరోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకున్నారు. పల్లె పండుగ కార్యక్రమం ద్వారా సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని సర్పంచ్ వెంకాయమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు దోప్పలపూడి సుధాకర్, మాజీ ఎంపీటీసీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, విశ్వం, గ్రామ పార్టీ అధ్యక్షులు నిజాంపట్నం సత్యనారాయణ, పరిసా సాంబశివరావు, పి ఓ ఆర్ డి శేఖర్ గ్రామ కార్యదర్శి సింధుజ పాల్గొన్నారు.

రైతులు తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు

వ్యవసాయ అధికారి విజయ్ బాబు

విశాలాంధ్ర – రేపల్లె : రైతులు సాగు ఖర్చులు తగ్గించుకుని అధిక దిగుబడులు సాధించేందుకు కృషి చేయాలని రేపల్లె మండలం వ్యవసాయ శాఖ అధికారి ఆర్ విజయ్‌బాబు అన్నారు. రేపల్లె రూరల్ మండల చోడాయి పాలెం, పిరాట్లంక గ్రామాలలో శుక్రవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయశాఖఅధికారివిజయబాబు అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంపై రైతులు అవగాహన పెంచుకుని పర్యావరణ కాలుష్యం తగ్గించుకోవాలని సూచించారు. మానవ ఆరోగ్య విషయాలపై రైతులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా ఎలుకల సామూహిక నిర్మూలన గురించి రైతులకు అవగాహన కల్పించారు. అలాగే సమగ్ర ఎరువులు వాడకం గురించి అవగాహన కల్పించడం జరిగింది. తదుపరి పంట పొలాలనువ్యవసాయ అధికారి పరిశీలించి రైతులకు తగు సూచనలు సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు, మండల వ్యవసాయ అధికారి విజయ్ బాబు, గ్రామ వ్యవసాయ సహాయకులు లావణ్య, ,సర్పంచులు.అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

మునగాకులో పోషక విలువలు మెండు

విశాలాంధ్ర – యద్దనపూడి : మునగాకులో పోషక విలువలు మెండుగా ఉన్నాయని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సిహెచ్ సుజాత అన్నారు. మండలంలోని యనమదల గ్రామంలో తల్లులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మునగాకు ఉపయోగించి వంటలు తయారు చేసుకోవాలని, పొడి తయారు చేసుకొని ప్రతిరోజు వంటలు చేసేటప్పుడు వంటల్లో ఉపయోగవంచుకోవడంతో పోషక విలువలు మెండుగా ఉంటాయని అన్నారు. అనంతరం గర్భిణీలకు కోడిగుడ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు సిహెచ్ సౌభాగ్యం,కే సుబ్బలక్ష్మి, ఆర్ హేమలత, మౌనికలు పాల్గొన్నారు.

తాగునీటి శుద్ధి కర్మాగారాన్ని పరిశీలించిన కమిషనర్

విశాలాంధ్ర – బాపట్ల : పురపాలక సంఘ పరిధిలోని పలు వార్డులు ను మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి పర్యటించారు. పట్టణ తాగు నీటి శుద్ధి కర్మాగారాన్ని పరిశీలించి దాని సామర్థ్యం శుద్ధీకరణ జరుగుతున్న తీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. లోతట్టు ప్రాంతాలైన 11 వ వార్డు ఇందిరానగర్ కాలనీ, 3 వ వార్డు రాజీవ్ గాంధీ కాలనీ యానాది సంఘం, 7 వ వార్డు శారదపూరి కాలనీ, వెన్నెల కంటి నగర్ ల నందు పర్యటించి అధిక వర్షాల కారణంగా నిలిచిన వర్షపు నీటి తరలింపును పర్యవేక్షించారు. అనంతరం ఇంజనీరింగ్ విభాగ సిబ్బంది హాజరు పట్టికను తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. కమీషనర్ వారి వెంట అసిస్టెంట్ ఇంజనీర్ జి. ఉమా మహేశ్వరరావు,శానిటరీ ఇనిస్పెక్టర్ శ్రీనివాస రావు, సిహెచ్ కరుణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర epaper.visalaandhra.com శనివారం 19 । అక్టోబర్ । 2024

కొత్తనందాయపాలెంలో పల్లె పండుగ

విశాలాంధ్ర - కర్లపాలెం : గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా రూ.10 లక్షలతో నిర్మించనున్న సిమెంటు రోడ్ల నిర్మాణానికి ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు గ్రామాభివృద్ధి లో భాగంగా సిమెంట్ రోడ్ కోసం పది లక్షల రూపాయల ఎన్ ఆర్ జీ ఎస్ నిధులు కేటాయించిన శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అట్ల వెంకటేశ్వరమ్మ ,జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి, ఎంపీడీఓ ఏ. శ్రీనివాసరావు, ఈఓపిఆర్ డి ఐ. శ్రీనివాసరావు ,పంచాయతీరాజ్ ఏ ఈ రమేష్ ,కార్యదర్శి మురళీకృష్ణారెడ్డి ,మాజీ సర్పంచ్ రావి రాంబాబురెడ్డి, అక్కల లీలా వెంకట రామ కృష్ణారెడ్డి,బీజేపీ పార్టీ నాయకులు షేక్ కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

ఉచిత న్యాయం సహాయం

విశాలాంధ్ర - రేపల్లె : జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో అందరికీ అందుబాటులో ఉచిత న్యాయం పొందేందుకు 15100 నెంబర్ కు డయల్ చేసి ఉచిత న్యాయం పొందవచ్చునని అహమ్మదీయ ఎడ్యుకేషనల్ సొసైటీ డైరెక్టర్ రేపల్లె మండలం కోర్టు పారా లీగల్ వాలంటీర్ సయ్యద్ తాహిర్ అహ్మద్ అన్నారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ రూపొందించిన స్టిక్కర్లను, పెద్ద పోస్ట్ ఆఫీస్, ఆర్టీసీ బస్టాండ్, ప్రభుత్వ ఉన్నత హై స్కూల్ గోడలపై, స్టిక్కర్లు అంటించి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత న్యాయ సహాయానికై 15100 కు ఫోన్ చేసి ఉచిత న్యాయ సహాయం పొందవచ్చునని తాహెర్ తెలిపారు.

పెంచిన విద్యుత్ చార్జీలు ఉపసంహరించుకోవాలి

విశాలాంధ్ర-టంగుటూరు : విద్యుత్ సర్దుబాటు చార్జీలను ఉపసంహరించుకోవాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక టంగుటూరు పట్టణ విద్యుత్ కార్యాలయం ఎదుట శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచబోమని చెప్పిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సర్దుబాటు పేరుతో ప్రజలపై 20 వేల కోట్ల రూపాయల భారం మోపటం దుర్మార్గమని దుయ్యబట్టారు. విద్యుత్ సర్దుబాటు చార్జీలను వెంటనే ఉపసంహరించుకోకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మరో విద్యుత్ పోరాటం నడుపుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు టి రాము, మండల నాయకులు వి మోజెస్, యానాది టంగుటూరి పాపారావు, కొప్పోలు రామారావు, ఎం బుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

కేయన్‌యల్ ప్లస్ కళాశాలను పార్థసారథి సందర్శన

విశాలాంధ్ర-సీఎస్‌పురం : కదిరి వెంకట నరసయ్య లక్ష్మమ్మ ప్లస్ కళాశాలను కదిరి బాబురావు విద్యాసంస్థలు సెక్రటరీ కం స్పాండెంట్ కదిరి పార్థసారథి శుక్రవారం సందర్శించారు. ఈ కార్యక్రమంలో కేవియన్ యల్ ప్లస్ కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇరగని చలపతి రావు, మాజీ ఎంపీటీసీ మూరం కాశిరెడ్డి పట్నం తిరుపతయ్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లంక గ్రామాల్లో ప్రజలకు ఉపాధి కల్పించాలి

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు,రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డి.రమాదేవి డిమాండ్

విశాలాంధ్ర - రేపల్లె : సిపిఎం ఆధ్వర్యంలో కృష్ణా నది వరద ముంపుకు గురైన లంక గ్రామాల్లో పెదలంక, తిప్పలగట్ట గ్రామాల్లో 2,40,000 విలువ చేసే దుప్పట్లు, చీరలు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎప్పుడు రానంత వరద ఈసారి కృష్ణా నదికి రావడంతో లంక గ్రామాల్లో ప్రజలు పూర్తిగా నష్టపోయారన్నారు. పేదలకు అందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా సీపీఎం కృషి చేసిందని, అన్నదాన కేంద్రాలు పెట్టి ప్రజలకు భోజన సౌకర్యం కల్పించామని తెలిపారు. లంక గ్రామాల ప్రజలకు ప్రభుత్వం కేవలం రూ.10 వేలు ఇచ్చి చేతులు దులుపుకున్నది,విజయవాడ తరహాలో 25 వేల రూపాయల నష్ట పరిహారం ఇవ్వాలన్నారు. ప్రభుత్వం తీసుకువచ్చిన ఉచిత ఇసుక, మద్యం పాలసీలు గత ప్రభుత్వం అమలు చేసిన విధంగానే ఉన్నాయని , భవన నిర్మాణ కార్మికులు ఉపాధిని కోల్పోయారని మరోవైపు మద్యం ద్వారా ప్రభుత్వం డబ్బులు మన దగ్గర నుంచి లాక్కుంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం చేస్తున్న పల్లె పండుగ కార్యక్రమం వల్ల ఉపాధి నిధులను రోడ్లకు, బిల్డింగ్లకు ఖర్చు చేస్తున్నారని లంక గ్రామాల్లో ఉపాధి పనులు కల్పించి నిధులను ఖర్చు చేయాల్సిన సమయంలో పనులు చూపించకుండా ఆ నిధులను పక్కదారి మళ్లీస్తున్నారు. సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డి రమాదేవి మాట్లాడుతూ కృష్ణానది వరద ముంపుకు గురైనటువంటి లంక గ్రామాల్లోప్రజలకు ఉపాధి కల్పించాలని, డ్వాక్రా రుణాలు రద్దు చేయాలని, మండల కార్యాలయం వద్ద మనం చేసిన వినతిలు అధికారులకు పట్టినట్లు లేకుండా ఉన్నదని పెట్టుబడిదారులకు లక్షల కోట్ల రూపాయలు అప్పులను రద్దుచేసే ఈ ప్రభుత్వాలు పేదల నష్టపోయినప్పుడు ఆరు నెలల పాటు డ్వాక్రా రుణాల రద్దుచేయమంటేమిన్నకుండ ిపోయా యిందని ఆమె విమర్శించారు. ఉపాధి పనులు, డ్వాక్రా రుణాలు రద్దువిషయాలపై అధికా రులు, ప్రభుత్వం మాట్లాడకపోతే ప్రజలందరూ ఆందోళ నకు సిద్ధపడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఎం బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్. గంగయ్య, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు టి.కృష్ణమోహన్, సిహెచ్.మనిలాల్, భట్టిప్రోలు మండల నాయకులు మురుగుడు సత్యనారాయణ, నాగరాజు, కొల్లూరు మండల నాయకులు వేముల పల్లి వెంకటరామయ్య, బిఎల్కే ప్రసాద్, పెసర్లంక సీపీఎం నాయకులు రాజు, నాగేశ్వరరావు ప్రజలు పాల్గొన్నారు.

ఎస్సీ,ఎస్టీలకు 50 ఏళ్లకే పింఛన్ ఇవ్వాలి

దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్ర

విశాలాంధ్ర - చీరాల : చంద్రబాబు నాయుడు 2024 ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ఎస్సీ,ఎస్టీలకు 50 ఏళ్లకే పెన్షన్ ఇవ్వాలని బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలని సబ్ ప్లాన్ నిధులను వెంటనే విడుదల చేయాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్ర డిమాండ్ చేశారు. శుక్రవారం దళిత మహాసభ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి నేటికీ ఐదు నెలలు గడుస్తున్న ఎస్సీ ఎస్టీ బీసీలకు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ఒకటి కూడా అమలు చేయలేదని అన్నారు. జగన్ ప్రభుత్వం లో ఉన్న వృద్ధాప్య, వితంతు పెన్షన్లు తప్పక కొత్త పెన్షన్లు ఒక్కటి కూడా మంజూరు చేయలేదని ఎన్నికల్లో హామీ ఇచ్చిన ఎస్సీ ఎస్టీలకు 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తామని ఓట్లు వేయించుకొని ఆ ప్రస్తావని తీసుకురావడం లేదన్నారు .మనువాద బిజెపి మోడీ కి గొడుగు పడుతున్న చంద్రబాబు ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ల పేరిట అగ్రకులాలకు 10 శాతం ఉద్యోగాలు మెడికల్ ఇంజనీరింగ్ సీట్లు దోచిపెడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో దళిత మహా సభ నాయకులు మాచవరపు జూలి యన్,బహుజన గిరిజన వేదిక అధ్యక్షులు గంటా సుబ్బారావు, మెరిగ రమేష్ బాబు,మాల మహానాడు కార్యదర్శి కసుకుర్తి రాజు ఎరుకుల నాయకులు కోటి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సర్దుబాటు చార్జీలను రద్దు చేయాలి

విశాలాంధ్ర-ఒంగోలు: విద్యుత్ సర్దుబాటు చార్జీల ను రద్దు చేయాలని స్మార్ట్ మీటర్లు పెట్టవద్దని కోరుతూ సీపీఎం ఒంగోలు నగర కమిటీ ఆధ్వర్యంలో ఒంగోలు విద్యుత్ భవన్ ఎస్ ఇ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీఎం జిల్లా కార్యదర్శి యస్.డి హాని ఫ్ ఒకవైపు నిత్యవసర వస్తువులు ధరలు నింగి నంటుతున్నాయి మరోవైపు కరువు వరదలు వ్యాధులు వెంటాడుతున్నాయి. ఈ స్థితిలో ప్రజలకు ఉపశమనం కలిగించకపోగా గత ప్రభుత్వం పద్ధతిలోనే విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరిట 2022 - 23 సంవత్సరానికి సంబంధించి 8113 కోట్లు 2023- 24 కు సంబంధించి 11 వేల కోట్ల పైగా భారాలు ప్రజలపై మోపుతున్నారు. వీటిని రద్దు చేయాలని సిపిఎం డిమాండ్ చేస్తుంది. ఈరోజు ఈఆర్సీ ఎదుట చార్జీలపై ప్రజల అభిప్రాయాన్ని స్వీకరిస్తుంది ప్రజలు వ్యతిరేకించిన చార్జీలు విధిస్తున్నారు బాదుడే బాదుడు కార్యక్రమాన్ని ప్రతిపక్షంలో టిడిపి ఉన్నప్పుడు నిర్వహించారు. ఇప్పుడు ప్రభుత్వం వచ్చాక ప్రజలపై భారాలు మొదలు పెట్టాడు విద్యుత్ రంగంలో ప్రజా వ్యతిరేక సంస్కరణ వలన ఈ భారాలు విధిస్తున్నారు. కార్పొరేట్ కంపెనీలు లాభ పడుతున్నాయి ప్రజలు నష్టపోతున్నారు. ఈ విధానాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు ట్రూఅప్చార్జీలు సర్దుబాటు చార్జీలు వసూలు నిలిపివేయాలని సర్దుబాటు చార్జీల విధానాన్ని రద్దు కావాలని స్మార్ట్ మీటర్లు పెట్టరాదని కోరారు. ఈ కార్యక్రమానికి సిపిఎం ఒంగోలు నగర కార్యదర్శి జీ రమేష్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి కొండారెడ్డి,చీకటి శ్రీనివాసరావు కంకణాల ఆంజనేయులు,జిల్లా కమిటీ సభ్యులు బాలకోటయ్య, బి రఘురాం, కే రమాదేవి, జి శ్రీనివాసులు, పి కల్పన, నగర కార్యదర్శి వర్గ సభ్యులు దామా శ్రీనివాసులు,తంబి శ్రీనివాసులు, నగర కమిటీ సభ్యులు ఎస్టీ హుస్సేన్, తంగిరాల మహేష్ పాల్గొన్నారు.

పెద్ద దోర్నాల పంచాయతీ కార్యదర్శిగా శివకోటేశ్వరరావు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : పెద్దదోర్నాల మేజర్ పంచాయతీ కార్యదర్శిగా శివ కోటేశ్వరరావు శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీలో సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు. ఇక్కడ పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శి మోహన్‌రావు బదిలీపై మార్కాపురం వెళ్ళగా దోర్నాల ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శిగా శివ కోటేశ్వరావు పదవి బాధ్యతలు చేపట్టారు.

మానవతవాది నాగేశ్వరరావు

విశాలాంధ్ర-ఒంగోలు: పట్టణంలో ని ఎంసీఏ భవన్ నందు జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు మేకపాటి మాల్యాద్రి పాల్గొని పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘ సేవకుడు, జర్నలిస్టు, మానవతావాది స్వర్గీయ పలనాటి నాగేశ్వరావు కు ఏపీ ఈజేయు కు ఎనలేని అనుబంధం ఉందని దానిలొ అతను ఒక వ్యవస్థాపక అధ్యక్షుడు అని అతని సేవలు మరువలేనిమనీ కొనియాడారు, నాగేశ్వరరావు మన మధ్య లేకపోయినా మనందరి అభివృద్ధిని కోరుకునే వ్యక్తి అని అన్నారు. ఆయన చేసిన సేవలు నేటికీ ఎవరు మరువలేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఈజేయు ప్రధాన కార్యదర్శి ఆంధ్రకాలం సంపాదకుడు ఈర్ల శ్రీనివాసరావు, స్వాతి కిరణం రిపోర్టర్ సంజీవరావు, వజ్రాయుధం ఎడిటర్ మంకాల రామకృష్ణ, 99 రిపోర్టర్ బొడ్డు శ్రీనివాసరావు, వాణి న్యూస్ ఎడిటర్ జోగి శ్రీనివాసరావు, నేటి ఆయుధం స్టేట్ బ్యూరో ఎస్కే కాలేజ్ షావలి, వారధి ఛానల్ రిపోర్టర్ కోరుకొండ సుబ్బారావు, జనం గుండె చప్పుడు ఎడిటర్ ఆనంద్, పల్నాటి నాగేశ్వరరావు చిన్ననాటి మిత్రుడు శ్రీనివాసులు, మెట్రో టీవీ రిపోర్టర్ బాషా, కలల దండోరా ఎడిటర్ అంగలు కుర్తి ప్రసాద్ తదితరులు పాల్గొని ఈ సందర్భంగా నాగేశ్వరరావును గుర్తుచేసుకొని ఘన నివాళి అర్పించారు.

సైలెన్సర్ల శబ్ధం వస్తే చర్యలు తప్పవు

◈ మాడిఫైడ్ సైలెన్సర్లను రోడ్ రోలర్‌తో ధ్వంసం

◈ ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

◈ జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్

విశాలాంధ్ర-ఒంగోలు: జిల్లాలోని శాంతిభద్రతలు, నేరాలు నియంత్రణ, వాహనదారుల ట్రాఫిక్ ఉల్లంఘనలు జరగకుండా రోడ్డు భద్రతా నియమాలను పాటించేలా చూడటమే లక్ష్యంగా ఒంగోలు టౌన్ పరిధిలో విపరీతమైన ధ్వని పుట్టించే సైలెన్సర్ల బైకర్లపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. నెల రోజులో ఒంగోలు టౌన్ పరిధిలో ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి ద్విచక్ర వాహనాలకు మాడిఫైడ్ సైలెన్సర్ల ద్వారా అధిక శబ్దం చేసే 515 సైలెన్సర్ లను వాటిని శుక్రవారం జిల్లా ఎస్పీ దామోదర్, ఒంగోలులోని అద్దంకి సెంటర్ వద్ద రోడ్ రోలర్ తో ధ్వంసం చేశారు. నంబర్ ప్లేట్లు లేని/ ఇర్రెగ్యులర్ నంబర్ ప్లేట్లు ఉన్న1050 గుర్తించి వాటి పై చట్టపరమైన చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మోటార్ వాహనాల చట్టం నిబంధనలు ఉల్లంఘించి ద్విచక్ర వాహనాల కంపెనీ తయారీదారులు ఇచ్చిన సైలెన్సర్ స్థానంలో అధిక శబ్దాన్నిచ్చే సైలెన్సర్లతో ప్రయాణించే వాహనాలను ఉపేక్షించమన్నారు. బైకులకు విపరీత శబ్దాన్నిచ్చే సైలెన్సర్ అమర్చుకుని శబ్ద కాలుష్యం సృష్టిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడమే కాకుండా జరిమానా విధిస్తామని హెచ్చరించారు. బైకులకు కంపెనీలు నిర్దేశించిన సైలెన్సర్స్ తీసివేసి వేరే సైలెన్సర్లను మార్చడం వలన ధ్వని, గాలి కాలుష్యం జరుగుతుందని, భారీ శబ్దాలను చేస్తున్న వాహనాల వల్ల గుండె జబ్బులు కలిగిన వారు, వృద్ధులు భయపడుతున్న పరిస్థితులు ఎదురవుతున్నాయని చెప్పారు.

ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రత నియమాలను పాటించాలని, వాహనాలకు రణగొణ ధ్వనులు చేసే సైలెన్సర్ అమర్చుకొని ప్రజలకు, తోటి ప్రయాణికులకు అసౌకర్యం కల్గించకుండా బాధ్యతా యుతంగా ఉండాలని కోరారు. జిల్లా ఎస్పీ వెంట ఒంగోలు డిఎస్పీ ఆర్. శ్రీనివాసరావు, కె.వి.రాఘవేంద్ర, ఒంగోలు ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ఒంగోలు తాలూకా సిఐ అజయ్‌కుమార్, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు సిబ్బంది ఉన్నారు.

శ్రీ చైతన్య విద్యార్థినికి నేషనల్ మెడల్ అవార్డు

విశాలాంధ్ర-సింగరాయకొండ : పాండిచ్చేరిలో రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో 2024లో జరిగిన థర్డ్ ఫ్లోర్ కర్లింగ్ నేషనల్ ఛాంపియన్‌షిప్‌లో సింగరాయ కొండకు చెందిన ఎస్ కే ఖాదర్ బాషా కుమారుడు అష్రాఫ్ నేషనల్ ఫ్లోర్ కర్లింగ్ గేమ్‌లో కాంస్య పథకం సాధించినట్లు సింగరాయకొండ మండల పరిధిలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మణ్ సూర్యరావు శుక్రవారం ఒక ప్రత్యేక సమావేశంలో తెలియజేసినారు. ప్రశంసా పత్రాన్ని అందజేస్తున్న నేపథ్యంలో వారు మాట్లాడుతూ ఐదవ తరగతి చదువుతున్న అష్రాఫ్ మన ప్రకాశం జిల్లాకి వన్నె తెచ్చాడని ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయా, మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి అభినందనలు తెలియజేశారు.

వర్షానికి కూలిన ఇల్లు - తప్పిన ప్రమాదం

విశాలాంధ్ర-బేస్తవారిపేట : మండలంలోని సోమవారపేట గ్రామంలో దాదాపు 20 సంవత్సరాల క్రితం కట్టించిన కొంపల వెంకటరత్నం అనే వృద్ధురాలి నివాసం ఇటీవల కురిసిన వర్షాలకు బుధవారం రాత్రి గోడలు పడిపోయి కూలి పోయింది. దీంతో తృటిలో ప్రమాదం తప్పింది. గ్రామస్తుల సమాచారంతో విషయం తెలుసుకున్న బేస్తవారిపేట తహసీల్దార్ జితేంద్ర సంఘటన స్థలానికి చేరుకొని పడిపోయిన ఇంటిని పరిశీలించి, కుటుంబీలను పరామర్శించారు. ఈ సందర్భంగా రూ. 1,20,000ల నష్టం వాటిల్లినట్టు బాధితులు తెలుపగా ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందేలా చూస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా జితేంద్ర మాట్లాడుతూ ఈ వర్షాకాల సమయంలో తడిసిన కరెంటు స్తంభాలు, మట్టి మిద్దెలు, ఇనుప తీగల మీద బట్టలు ఆరేయడం, నీళ్లు వేడి చేసుకునే హీటర్లు తదితర వాటి దగ్గర అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. విషయాన్ని తెలుసుకొని వెంటనే స్పందించిన తహశీల్దార్ జితేంద్ర కుమార్‌కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వీఆర్వో శేఖర్ రెడ్డి, వీఆర్ఏలు, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

డిస్‌లెక్సియాపై అవగాహన

విశాలాంధ్ర-బేస్తవారిపేట : డిస్‌లెక్సియా అనేది అక్షరాలను, పదాలను గుర్తించడం, రాయడంలో ధ్వనులను గుర్తించడంలో ప్రభావితం చూపుతుందని, దీనిని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను త్వరగా గుర్తించినట్లయితే విద్యార్థుల్లో మార్పు తీసుకురావచ్చని ఎంఈఓ సీవీ రమణారెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల(మెయిన్)లో శుక్రవారం డిస్ లెక్సియాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిస్ లెక్సియా అనేది నాడీ తేడా వల్ల వస్తుందని, జనాభాలో 10 శాతం మందిని ప్రభావితం చేస్తుందని, విద్యను నేర్చుకోవడంలో తేడా చూపిస్తుందన్నారు. అటువంటి వారికి ప్రత్యేక బోధన చేయడం ద్వారా వారిలో పురోభివృద్ధి సాధించవచ్చని తెలిపారు. అనంతరం బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్పీలు మురళీ మోహన్ రావు, శశికళ, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాత్రి వేళ పోలీస్ తనిఖీలు

-శాంతి భద్రతల,నేరాలు నియంత్రణ కోసమే

-జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్

విశాలాంధ్ర-ఒంగోలు: జిల్లాలోని శాంతిభద్రతల దృష్ట్యా, నేరాలు నియంత్రణకు రాత్రి వేళ జిల్లా కేంద్రంలో గస్తీ పర్యవేక్షించేందుకు స్వయంగా జిల్లా ఎస్పీ దామోదర్ రాత్రి ఒంగోలులోని రామ్ నగర్, భాగ్యనగర్, మంగమూరు రోడ్డు,త్రోవగుంట మరియు ముఖ్యమైన పలు ప్రదేశాలలోను జిల్లా ఎస్పీ సందర్శించి సిబ్బందికి మరియు అధికారులకు పలు సూచనలు తెలియచేసారు. వాహనాల తనిఖీలు నిర్వహించాలని, అనుమానితులు, గుర్తు తెలియని వ్యక్తులను నిలిపి వివరాలు తెలుసుకోవాలని, ఆధార్ కార్డులు పరిశీలించాలని, అనుమానితులను పోలీసుస్టేషన్‌కు తరలించి విచారణ చేయాలన్నారు. ఎలాంటి సంఘటనలు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పోలీసులు నాకాబందీ నిర్వహించారు. ఒంగోలు టౌన్ లో 35 టీములు, జిల్లా వ్యాప్తంగా పోలీస్ అధికారులు మరియు సిబ్బంది ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలోని నిర్వహిస్తున్న ప్రత్యేక డ్రైవ్ లో భాగంగా హైవేలు, రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, గ్రామ శివారులు, ప్లైఓవర్ల పక్కన నివసించే అనుమానితుల వ్యక్తులను మరియు కొత్త వ్యక్తులను విచారణ మరియు వాహనాలు తనిఖీలు చేస్తున్నారు. రాత్రి గస్తీ సమయంలో బీట్ లను తరుచుగా తనిఖీ చేస్తూ అధికారులు సిబ్బంది అప్రమత్తం చేస్తున్నారు ఎవరికైనా అనుమానస్పద వ్యక్తులు ఉంటే వెంటనే డయల్ -112/100 లేదా స్థానిక పోలీస్ స్టేషన్ కు తెలియచేయాలని ఎస్పీ ప్రజలను కోరారు. అదేవిధంగా జిల్లావ్యాప్తంగా ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ అధికారులు డిఎస్పీలు,సీఐలు,ఎస్సైలు మరియు సిబ్బంది ముఖ్యమైన ప్రదేశాలలో శాంతి భద్రతల దృష్ట్యా, నేరాల నియంత్రణకు, సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారు.

విద్యుత్ ఛార్జీలు తగ్గించాలి

సీపీఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్

విశాలాంధ్ర-పామూరు : ప్రజలపై మోపిన విద్యుత్ బారాలను తగ్గించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ డిమాండ్ చేశారు. శుక్రవారం విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన హనీఫ్ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజల మీద భారాలు మోపిందన్నారు. టీడీపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వైసీపీ ప్రభుత్వం బాదుడే బాదుడు కార్యక్రమాన్ని చేపట్టిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత కూటమి ప్రభుత్వం వైసీపీ బాటలో నడుస్తుందని, కార్పొరేట్లకు అదనపు ఆదాయాన్ని సిద్ధం చేస్తుందని, స్మార్ట్ మీటర్లు నిలిపి వేయాలన్నారు. పెంచిన విద్యుత్ చార్జీలను ఉపసంహరించుకోకుంటే రాష్ట్రవ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, మేధావులను కలుపుకొని మరో విద్యుత్ ఉద్యమాన్ని నిర్మిస్తామని హెచ్చరించారు అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సబ్ స్టేషన్ సిబ్బంది లైన్ మాన్ గోపికి అందజేశారు. సీపీఎం మండల కార్యదర్శి కె మాల్యాద్రి 12వ వార్డు మెంబర్ షేక్ మస్తాన్ కే శంకర్ సిహెచ్ వెంకటేశ్వర్లు షేక్ ఖాసిం సాహెబ్ సయ్యద్ రమీజా మాదారమ్మ మస్తానమ్మ అంజలి షేక్ గౌస్ బాషా షేక్ కల్లా బాక్స్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కోసమే 'పల్లె పండుగ'

విశాలాంధ్ర-పీసీపల్లి : పల్లెల అభివృద్ధి కోసమే పల్లె పండుగ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని పిసిపల్లి ఇన్‌ఛార్జి ఎంపీడీవో ప్రభాకర్ శర్మ అన్నారు. పల్లె పండుగ వారోత్సవాలలో భాగంగా మండలంలోని శుక్రవారం తలకొండపాడు గుంటుపల్లి లక్ష్మక్కపల్లి గ్రామపంచాయతీలలో రూ 90 లక్షల రూపాయలతో సిసి రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో సిమెంటు రోడ్లు డ్రైనేజీలు, తాగునీటి సౌకర్యం కల్పించేందుకే ప్రభుత్వం పల్లె పండుగ వారోత్సవాలు చేపట్టిందని అన్నారు. ఎంపీడీవో ప్రభాకర్ పంచా యతీరాజ్ ఏఈ తిరుపాలయ్య మండల టీడీపీ నాయకులు పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

స్నేహ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభం

విశాలాంధ్ర -ఒంగోలు: స్థానిక సుందరయ్య భవనం రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన స్నేహ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా దామచర్ల మాట్లాడుతూ హాస్పిటల్ ల సముదాయంగా ఉన్న సుందరయ్య భవనం రోడ్లో డాక్టర్ శరత్, ఆయన సతీమణి డాక్టర్ సాయిస్నేహలు నూతన హాస్పిటల్ ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. గతంలో మెరుగైన వైద్యాల కోసం విజయవాడ, హైదరాబాద్, చెన్నై వంటి మహానగరాలకు పోవాల్సిందే అన్నారు. కానీ నేడు పరిస్థితి లేదన్నారు. డాక్టర్ శరత్, డాక్టర్ సాయి స్నేహలు మెరుగైన వైద్యాన్ని అతి తక్కువ ధరలకు అందించాలని కోరారు.

డాక్టర్ దామచర్ల శ్రీమన్నారాయణ, డాక్టర్ హిమబిందులతో పాటు ఒంగోలు నగరంలోని పలువురు డాక్టర్లు డాక్టర్ శరత్, సాయి స్నేహలను అభినందించారు. కార్యక్రమంలో ఒంగోలు నగర కమిషనర్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చోరీ కేసులో నిందితుడి అరెస్ట్

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని మక్కినేని వారి పాలెం గ్రామంలో ఈనెల ఎనిమిదో తేదీన జరిగిన దొంగతనం కేసులో నిందితుడు గొల్లపోలు రామాంజనేయులను శుక్రవారం అరెస్టు చేసినట్లు ఎస్ ఐ వై నాగరాజు తెలిపారు. మండలంలోని మక్కినేని వారి పాలెం గ్రామంలో ఓ ఇంట్లో బీరువా పగలగొట్టి దొంగతనం చేసిన కేసులో ముద్దాయిని అరెస్ట్ చేశారు. జిల్లా ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు ముండ్లమూరు ఎస్సై వై నాగరాజు తన సిబ్బందితో కలిసి ముద్దాయిని పట్టుకోవడానికి శ్రమించి 17వ తేదీన గొల్లప్రోలు అంజనేయులు వేంపాడు క్రాస్ రోడ్ వద్ద అరెస్టు చేశారు. ముద్దాయి పల్నాడు జిల్లా, నూజెండ్ల మండలం, కొండలరాయుని పాలెం గ్రామం, అతని వద్ద నుండి 50 వేల రూపాయల చోరీ సొత్తును స్వాధీనం పరుచుకొని, కోర్టు ముందు హాజరు పరచగా, కోర్టు ముద్దాయికి 14 రోజులు కోర్టు రిమాండ్ విధించినట్లు ఎస్సై తెలిపారు.

జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో ప్రసాద్‌కు రజితం

విశాలాంధ్ర - చీరాల : బాపట్ల జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ కార్యదర్శి అన్నదాత యజ్ఞప్రసాద్ జాతీయస్థాయి బెంచ్ ప్రెస్ పోటీల్లో 157.5 కేజీల బరువు ఎత్తి రజిత పతకం సాధించారు. ఈ సందర్భంగా బాపట్ల జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు,కామాక్షి కేర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఎండి తాడివలస దేవరాజు విజేతకు అభినందనలు తెలియజేశారు. అక్టోబర్ 14 నుండి 18 తేదీల్లో గోవా రాష్ట్రం వాస్కో లోని రవీంద్రభవన్‌లో పవర్ లిఫ్టింగ్ ఇండియా ఆధ్వర్యంలో 33వ జాతీయస్థాయి సబ్ జూనియర్, జూనియర్,సీనియర్,మాస్టర్స్ మహిళల పురుషుల క్లాసిక్ అండ్ ఎక్యూప్డ్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ -2024 నిర్వహించారు. ఐదు రోజులపాటు జరిగిన పోటీల్లో చీరాల ప్రాంతానికి చెందిన అన్నదాత యజ్ఞ ప్రసాద్ మాస్టర్స్-2 ,విభాగంలో పురుషుల 93 కిలోల కేటగిరీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరపున పోటీపడి 157.5 కేజీల బరువును ఎత్తి ద్వితీయ స్థానంలో నిలిచి జాతీయస్థాయి రజిత పతకం సాధించారు. ఏ వై ప్రసాద్ కు బాపట్ల జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ వైస్ ఛైర్మన్ పర్చూరు కుమారినంద, అధ్యక్షులు చిన్న అంబేశ్వర రెడ్డి, నాగేశ్వరరావు తదితరులు అభినందనలు తెలిపారు.

మెగా జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-అద్దంకి : రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ సహకారంతో అసిస్ట్ మరియు నిపుణస్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఈనెల 29న అద్దంకి రహదారుల అతిథిగృహం నందు నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమీషనర్ రవీంద్ర అన్నారు. జాబ్‌మేళాకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను శుక్రవారం రహదారుల అతిథి గృహం నందు ఆవిష్కరించారు. ఈసందర్భంగా అసిస్ట్ సంస్థ కార్యదర్శి జాష్టి కృష్ణ మాట్లాడుతూ జాబ్‌మేళాలో 1000 మందికి పైగా నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు 25 కంపెనీలు పాల్గొననున్నాయన్నారు. నిరుద్యోగులు ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి బత్తిన శింగయ్య,తెదేపా నేతలు తదితరులు పాల్గొన్నారు.

రావూరి భరద్వాజ వర్ధంతి

విశాలాంధ్ర - మార్టూరు : జ్ఞానపీఠ అవార్డు గ్రహీత ప్రముఖ కవి రావూరి భరద్వాజ వర్ధంతి వేడుకలు శుక్రవారం మండల కేంద్రం మార్టూరు అమ్మ అనాథ ఆశ్రమంలో ఘనంగా నిర్వహించారు. పాకుడు రాళ్లు నవలకు గాను భారత ప్రభుత్వం చే జ్ఞానపీఠ అవార్డు అందుకున్న రావూరి భరద్వాజ నేటి తరాలకు ఆదర్శమని నాయకులు కొనియాడారు. జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యకమంలో భరద్వాజ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి అనంతరం అన్నదానం నిర్వహించారు.

అద్దంకి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా

విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

విశాలాంధ్ర - అద్దంకి : అద్దంకి నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. బల్లికురవ మండలం అంబడిపూడి గ్రామంలో జరిగిన పల్లెపండగ కార్యక్రమంలో అధికారులు, కూటమి నేతలతో కలసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా రూ.30 లక్షల ఉపాధి హామీ నిధులతో గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శిలాఫలకాన్ని ఆవిష్కరించి, భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామ ప్రజల నుండి అర్జీలను స్వీకరించి వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన 4 నెలల్లోనే రూ.4,500 కోట్లతో అభివృద్ధి పనులు చేపటామని, రాష్ట్రవ్యాప్తంగా 3 వేల కిలో మీటర్ల సిమెంట్ రహదారులు ప్రారంభించామని,ఆనాడు జగన్ రెడ్డి ఎందుకు చేయలేకపోయారని ప్రశ్నించారు. 25వేల గోకులాలు నిర్మించి పాడి రైతులకు అండగా ఉండేలా పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఉద్యానవన రైతులకోసం 65 వేల ఎకరాల్లో పండ్ల తోటలు సాగుచేసి హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్దేలా ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. దీంతో రైతులకు ఆర్థికంగా మేలు జరుగుతుందన్నారు. జగన్ ప్రభుత్వంలో అవినీతి, దోపిడియే యజ్ఞంగా పనిచేశారని 14లక్షల కోట్ల అప్పులు ప్రజల నెత్తిన పెట్టి పోయాడని ధ్వజమెత్తారు. అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. అధికారులు కూడా ప్రజలు మెచ్చేలా ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి అభివృద్ధికి పునరంకితం కావాలని సూచించారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో వ్యవస్థలన్నీ ధ్వంసం అయ్యాయని. అభివృద్ధిని గాలికి వదిలేసి సంక్షేమం పేరుతో ప్రజలను సంక్షోభంలోకి నెట్టివేశాడన్నారు. కూటమి ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన రాష్ట్ర పునఃనిర్మాణానికి చర్యలు చేపట్టిందన్నారు. నూతన రోడ్లు,మరుగు కాలువల నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. దశలవారీగా అన్ని గ్రామాలలో రోడ్లు, డ్రెయిన్లు అభివృద్ధి చేసేలా పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. కొత్త పింఛన్లు అందించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ఎన్నికల హామీ మేరకు దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలెండర్లు, ఉచిత బస్సు ప్రయాణం అమలు చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తున్నారు. నియోజకవర్గంలో అన్ని గ్రామాలను పక్కా ప్రణాళికతో అభివృద్ధి చేస్తామన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగునీరు, ఎరువులు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, కార్యకర్తలు,గ్రామ ప్రజలు, అధికారులు పాల్గొన్నారు.

ఆధునిక సాంకేతికతను అలవర్చుకోవాలి

జిల్లా వ్యవసాయ అధికారి వై.రామకృష్ణ

విశాలాంధ్ర - మార్టూరు : క్షేత్రస్థాయిలో రైతులతో మమేకమై ఉండే రైతు సేవా కేంద్రాల సిబ్బంది మారుతున్న కాలాన్ని బట్టి ఆధునిక సాంకేతికతను అలవర్చుకున్నప్పుడే రైతాంగానికి మరింత సేవ చేయగలుగుతామని బాపట్ల జిల్లా వ్యవసాయ అధికారి వై.రామకృష్ణ అన్నారు. మార్టూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో శుక్రవారం మార్టూరు అద్దంకి సబ్ డివిజన్ల పరిధిలోని 10 మండలాలకు చెందిన రైతు సేవా కేంద్రాల సిబ్బందితో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పంటల బీమా ప్రయోజనాలు రైతులకు అందాలంటే సిబ్బంది పంట కోత ప్రయోగాలు సరైన సమయానికి కేటాయించిన భూములలో నిర్వహించి నివేదికలను సకాలంలో ఉన్నతాధికారులకు పంపించాలన్నారు. బాపట్ల వ్యవసాయ సహాయ సంచాలకులు రత్నకుమారి మాట్లాడుతూ రబీలో అమలు జరిగే ప్రధాని ఫసల్ బీమా యోజన పథకం వర్తించే పంటల గురించి వాటి ప్రీమియం వివరాలను రైతులకు తెలియజేయాలని అన్నారు. ఏరువాక కేంద్రం బాపట్ల కోఆర్డినేటర్ డాక్టర్ బాల మురళీధర్ నాయక్ మొక్కజొన్నలో యాజమాన్య పద్ధతులు పంటను ఆశించే పురుగులు నివారణ చర్యలు గురించి తెలిపారు. మరో శాస్త్రవేత్త ఎన్ కామాక్షి శనగ, వరి పంటలలో అధిక దిగుబడులను ఇచ్చే నూతన వంగడాల గురించి సిబ్బందికి వివరించారు. కార్యక్రమంలో ఏడీఏలు కె.వి శ్రీనివాసరావు, ఎన్ మోహన్‌రావు, ధనరాజ్, ఏవోలు వి కిరణ్ కుమార్, కే వెంకటకృష్ణ,ఎస్‌విడి కుమారి, డి సుబ్బారెడ్డి, వేణుగోపాల్, శ్రీనివాసరావు,ఎన్ మీ రమ్య, సుధీర్, ఆదినారాయణ చౌదరి పది మండలాలకు చెందిన రైతు సేవా కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

బాలిక కంటి చూపుకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర - బాపట్ల రూరల్ : పుట్టుకతోనే ఒక కంటి చూపుతో ఉన్న బాలికకు ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ సభ్యులు ఆర్థిక సహాయం అందించారు. బాపట్ల మండలం పాండురంగాపురంకు చెందిన రెండో తరగతి చదువుతున్న వెంకట మౌనిత ఒక కంటి చూపుతో ఇబ్బంది పడుతుండటంతో గుంటూరు శంకర కంటి ఆసుపత్రికి వెళ్లగా మదురై తీసుకెళ్తే మెరుగైన వైద్యంతో గాజు గ్లాస్‌తో కంటిని పెడతారని బాలిక తల్లిదండ్రులు తెలిపారని పేర్కొన్నారు. పేదరికంలో ఉన్న మౌనిత కుటుంబానికి ఆర్థిక స్థోమత లేకపోవటంతో ఆర్గనైజేషన్ సభ్యులు చెల్లి అశోక్ కుమార్‌కి తెలియచేయగా సభ్యుల సహాయ సహకారాలతో మౌనిత కుటుంబానికి ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ సభ్యులు కొంత ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వేజండ్ల శ్రీనివాసరావు, అధ్యక్షులు బండ్రెడ్డి గోపి, ట్రెజరర్ జోగి సువర్ణ రాజు, సభ్యులు విన్నకోట శ్రీనివాసరావు, యాసం రాజా రమేష్, శ్రీనివాసరావు, కందుల శ్రీకాంత్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధి కోసమే పల్లె పండగ

విశాలాంధ్ర - కర్లపాలెం : గ్రామాల అభివృద్ధి కోసమే పల్లె పండగ కార్యక్రమాన్ని ప్రభుత్వం తలపెట్టిందని ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు పేర్కొన్నారు. పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం గ్రామంలోని వెన్నెలకంటి నగర్‌లో సిమెంట్ రోడ్ నిర్మాణం కొరకు జరిగిన పూజా కార్యక్రమంలో ఎంపిడిఓ ఏ.శ్రీనివాసరావుతో కలిసి ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు శంకుస్థాపన చేశారు. గ్రామ అభివృద్ధి కోసం రూ.15 లక్షలతో నిధులను ఎన్ఆర్‌జీఎస్ (గ్రాంట్స్) తరపున ఇచ్చిన బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజుకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇఓపిఆర్‌డి ఐనంపూడి శ్రీనివాసరావు, సెక్రటరీ పి వెంకటేశ్వర రావు, ఎన్ ఆర్ జీ ఎస్ ఏ పి ఓ మహేష్, టెక్నికల్ అసిస్టెంట్ శివయ్య, గ్రామ పెద్దలు మాడా శ్రీనివాసరావు, బీసాబత్తుని గోపి, టిడిపి ఇన్చార్జి మునిపల్లె చిన్న, నర్రావుల బ్రహ్మయ్య, సచివాలయం సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు మంచినీటి సరఫరాకి అంతరాయం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : బాపట్ల పట్టణంలో శనివారం నీటి సరఫరా నిలిపి వేస్తున్నామని బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి తెలిపారు. బాపట్ల పట్టణంలో మంచినీటి సరఫరా అయ్యే పైపులైన్లు లీకులు ఏర్పడడంతో మరమ్మతుల కోసం మంచి నీరు సరఫరా చేయలేక పోతున్నామని ప్రజలు గమనించి పురపాలక సంఘ అధికారులకు సహకరించాలని ఆయన కోరారు.